కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 30, జూన్ 2026 16 పేజీలు





2లో

## ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి




# వివాదాల సుడిగుండం లో సింగరేణి

బొగ్గు నిల్వలపై భారీ ఆరోపణలు

టెండర్ల కేటాయింపుల్లో కోట్ల రూపాయల ప్రశ్నలు

మెడికల్ బోర్డు అక్రమాలతో దెబ్బతిన్న ప్రతిష్ఠ

విచారణల డిమాండ్లతో రాజకీయంగా వేడెక్కిన సంస్థ

పారదర్శకతపై ప్రశ్నార్థకంగా సింగరేణి భవిష్యత్తు..?

గోదావరిఖని, ప్రభాతవార్త: దేశంలోనే రెండో అతిపెద్ద ప్రభుత్వ బొగ్గు సంస్థగా పేరొందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) గత రెండేళ్లుగా వరుస వివాదాలు, అవినీతి ఆరోపణలు, విచారణల డిమాండ్లతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. బొగ్గు నిల్వల లెక్కల్లో వ్యత్యాసాలు, ఓవర్‌బర్డెన్ (ఓబీ) టెండర్ల కేటాయింపులు, సోలార్ ప్రాజెక్టుల ఖర్చులు, మెడికల్ బోర్డు అక్రమాలు, డీజిల్, పేలుడు పదార్థాల కొనుగోళ్ల వరకు అనేక అంశాలపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు సీబీఐ, న్యాయ విచారణలు కోరుతుండగా, యాజమాన్యం మాత్రం అన్ని వ్యవహారాల్లో నిబంధనల మేరకే వ్యవహరించామని చెబుతోంది. అయితే వరుసగా బయటపడుతున్న ఆరోపణలు సంస్థ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

2లో



2లో

## గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

### గ్రామాల్లో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు : మంత్రి పొన్నం

చిగురుమామిడి, ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా ఓగులాపూర్ చిగురుమామిడి, బొమ్మనపల్లి గ్రామాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా ఓగులాపూర్ లో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వివో మహిళా సమైక్య భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.





## నూకపల్లిలో దారుణం..

### భార్యను హతమార్చి భర్త బలవర్మరణం.. అనాధగా మారిన ఆరేళ్ల దత్తత కుమారుడు

2లో

మల్యాల /ప్రభాతవార్త : మల్యాల మండలంలో నూకపల్లి గ్రామంలో సోమవారం కట్టుకున్న భార్య ను గొంతు నులిమి చంపి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డ దారుణ సంఘటన గ్రామంలో విషాదం నెలకొంది, స్థానికులు కథనం మేరకు,గ్రామానికి చెందిన వోలపు నాగరాజు (40) భార్య లక్ష్మి(35) వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ ఉండగా, వీరికి సంతానం లేనందున గత ఆరేళ్ల క్రితం క్రితం శ్రేయాన్ (6) అనే బాబును దత్తత తీసుకొన్నారు,

# వివాదాల సుడిగుండంలో సింగరేణి

**బొగ్గు నిల్వలపై భారీ ఆరోపణలు**

**టెండర్ల కేటాయింపుల్లో కోట్ల రూపాయల ప్రశ్నలు**

**మెడికల్ బోర్డు అక్రమాలతో దెబ్బతిన్న ప్రతిష్ఠ**

**విచారణల డిమాండ్లతో రాజకీయంగా వేడెక్కిన సంస్థ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశంలోనే రెండో అతిపెద్ద ప్రభుత్వ బొగ్గు సంస్థగా పేరొందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) గత రెండేళ్లుగా వరుస వివాదాలు, అవినీతి ఆరోపణలు, విచారణల డిమాండ్లతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. బొగ్గు నిల్వల లెక్కల్లో వ్యత్యాసాలు, ఓవర్‌బర్డెన్ (ఓబీ) టెండర్ల కేటాయింపులు, సోలార్ ప్రాజెక్టుల ఖర్చులు, మెడికల్ బోర్డు అక్రమాలు, డీజిల్, పేలుడు పదార్థాల కొనుగోళ్ల వరకు అనేక అంశాలపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు సీబీఐ, న్యాయ విచారణలు కోరుతుండగా, యాజమాన్యం మాత్రం అన్ని వ్యవహారాల్లో నిబంధనల మేరకే వ్యవహరించామని చెబుతోంది. అయితే వరుసగా బయటపడుతున్న ఆరోపణలు సంస్థ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**బొగ్గు నిల్వలపై భారీ ఆరోపణలు**

ఇటీవల అత్యంత సంచలనంగా మారిన అంశం రూ.1,600 కోట్ల విలువైన సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వల వివాదం. సంస్థ రికార్డుల్లో ఉన్నట్లు చూపించిన బొగ్గు భౌతికంగా అందుబాటులో లేదని ప్రతిపక్షాలు ఆరోపించాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించినట్లు చూపించేందుకు లెక్కల్లో మార్పులు చేశారని విమర్శలు వచ్చాయి. ఈ వ్యవహారం రాజకీయంగా పెద్ద దుమారమే రేపింది. కేంద్ర బొగ్గు శాఖ దృష్టికి కూడా విషయం చేరడంతో ఉన్నతస్థాయి విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ వివాదం సింగరేణి విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తింది.

**టెండర్లలో పారదర్శకతపై సందేహాలు**

ఓబీ తొలగింపు పనులు, గనుల అభివృద్ధి, సోలార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల టెండర్ల కేటాయింపుల్లో కూడా భారీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. గతంలో అమలులో ఉన్న టెండర్ విధానాన్ని మార్చి, కొందరు కాంట్రాక్టర్లకు అనుకూలంగా నిబంధనలు రూపొందించారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. పోటీ ధరలను పక్కనబెట్టి అధిక రేట్లతో పనులు అప్పగించడం వల్ల సంస్థపై వందల కోట్ల రూపాయల అదనపు భారం పడిందని విమర్శించాయి. రామగుండం, జైపూర్ ప్రాంతాల్లో చేపట్టిన సోలార్ ప్రాజెక్టుల ఖర్చులు కూడా జాతీయ సగటుతో పోలిస్తే అధికంగా ఉన్నాయని పేర్కొంటూ పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశాయి. ఈ ఆరోపణలు సంస్థలో టెండర్ ప్రక్రియ పారదర్శకతపై అనుమానాలు పెంచుతున్నాయి.

**మెడికల్ బోర్డు అక్రమాలతో కలకలం**

సింగరేణి కారుణ్య నియామకాల వ్యవస్థలో బయటపడిన మెడికల్ బోర్డు అక్రమాలు సంస్థ ప్రతిష్ఠకు మరో పెద్ద దెబ్బగా మారాయి. విధుల్లో కొనసాగగలిగే ఉద్యోగులను కూడా డబ్బులు తీసుకుని ఖిఅన్‌ఫిట్‌ఖిగా ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించినట్లు ఆరోపణలు రావడంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో కొంతమంది వైద్యులు, అధికారులు అరెస్టు కావడం సంచలనంగా మారింది. ఉద్యోగాల కోసం అమలు చేస్తున్న కారుణ్య నియామకాల వ్యవస్థలో అవినీతి చోటుచేసుకోవడం కార్మికుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

**కొనుగోళ్లు, రాజకీయ విమర్శలతో ఒత్తిడి**

డీజిల్ కొనుగోలు విధానంలో మార్పులు చేసి సంస్థపై అదనపు పన్ను భారం మోపారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ నుంచి నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని మార్చడం వల్ల సంస్థకు ఆర్థిక నష్టం జరిగిందని విమర్శలు వచ్చాయి. అదే విధంగా పేలుడు పదార్థాలను మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారాలపై అంతర్గత, స్వతంత్ర విచారణలు జరపాలని డిమాండ్లు కొనసాగుతున్నాయి. ఒకవైపు సంస్థలో ఆర్‌ఎఫ్‌ఐడీ, జీపీఎస్ వంటి ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థలు అమలులో ఉన్నాయని యాజమాన్యం చెబుతున్నప్పటికీ, మరోవైపు వరుస ఆరోపణలు, విచారణల డిమాండ్లు సింగరేణి పాలన, ఆర్థిక నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.సింగరేణి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సంస్థ. అలాంటి సంస్థపై వరుసగా అవినీతి ఆరోపణలు, పరిపాలనా లోపాల విమర్శలు రావడం కార్మికుల్లో, ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆరోపణలపై నిష్పాక్షిక, పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే సంస్థ ప్రతిష్ఠ పునరుద్ధరించబడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## గ్రామాలు బాగుంటేనే

# రాష్ట్రం బాగుంటుంది

**గ్రామాల్లో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు : మంత్రి పొన్నం**

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా ఓగులాపూర్ చిగురుమామిడి, బొమ్మనపల్లి గ్రామాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా ఓగులాపూర్ లో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వివో మహిళా సమైక్య భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం ప్రారంభం సందర్భంగా ఓ ఓగులాపూర్ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి ఈ మహిళా సమైక్య భవనం కేవలం ఒక భవనం మాత్రమే కాదు, గ్రామ ప్రజల ఐక్యతకు, మహిళల సాధికారతకు, గ్రామాభివృద్ధికి ఒక కేంద్ర బిందువుగా నిలవబోతోందని, మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, శిక్షణా తరగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన సమావేశాలు ఇకపై ఒకే చోట నిర్వహించుకునే అవకాశం ఈ భవనం ద్వారా కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, విద్య, వైద్యం వంటి అన్ని రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు బూత్ లెవల్ ఏజెంట్లు తో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. 2002 తో బాటు 2025 ఓటరు జాబితాలను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి, ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని అవగాహన కల్పించడం జరిగింది. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలో 16



లక్షల రూపాయల అంచనా వ్యయంతో వివో మహిళా సమైక్య భవనానికి కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,ఆర్డీవో, మండల శాఖల ఉన్నత అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రం లో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయం లో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి కానుకలు సమర్పించారు. ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# డ్రైవర్‌కు జైలు శిక్ష

**కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:** అజాగ్రత్తగా అతివేగంగా ఆర్టీసీ బస్సును నడిపి, ప్రమాదంలో ఒకరి మృతికి కారకుడైన డ్రైవర్ కుల్జాల దామోదర్ (56)కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ రెండవ అదనపు జిల్లా జడ్జి పావని సోమవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన తుమ్మనవేని శ్రీనివాస్ (32) 2020 మార్చి 4న మధ్యాన్నం తన భార్యను కరీంనగర్ వెళ్లేందుకు తన మోటార్ సైకిల్ పై దుర్షెడు బస్ స్టేజి వద్ద దింపాడు. తిరిగి గోపాల్ పూర్ వెళ్ళడం కోసం రోడ్ దాటెందుకు వేచి ఉండగా హైదరాబాదు నుండి అసిఫాబాద్ వెళ్తున్న ఆసిఫాబాద్ డిపోకు చెందిన బస్సు డ్రైవర్ బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ శ్రీనివాస్ కు ప్రమాదం జరపగా బస్సు కిందపడి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడు . ఈ సంఘటనపై మృతుడు శ్రీనివాస్ భార్య కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ తులా శ్రీనివాసరావు కేసు దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సిడిఓ రాజేందర్ కోర్టులో ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆరెల్లి రాములు విచారించారు. సాక్షాధారాలు పరిశీలించిన జడ్జి నిందితుడు దామోదర్ కు జైలు శిక్ష జరిమానా విధించారు. ప్రమాదం అనంతరం డ్రైవర్ దామోదర్ ను ఉద్యోగం నుండి తొలగించారు.



# నూకపల్లిలో దారుణం..

**భార్యను హతమార్చి భర్త బలవర్మరణం**

**అనాథగా మారిన ఆరేళ్ల దత్తత కుమారుడు**

**మల్యాల /ప్రభాతవార్త :** మల్యాల మండలంలో నూకపల్లి గ్రామంలో సోమవారం కట్టుకున్న భార్య ను గొంతు నులిమి చంపి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డ దారుణ సంఘటన గ్రామంలో విషాదం నెలకొంది, స్థానికులు కథనం మేరకు,గ్రామానికి చెందిన వోలపు నాగరాజు (40) భార్య లక్ష్మి(35) వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ ఉండగా, వీరికి సంతానం లేనందున గత ఆరేళ్ల క్రితం క్రితం శ్రేయాన్ (6) అనే బాబును దత్తత తీసుకొన్నారు,కాగా నాగరాజు మద్యం కు బానిసైనందున తాగుడు మానాలని ఇంట్లో భార్య భర్తల మధ్య తరచూ గొడవ ఉండేవని అంటున్నారు, ఈ క్రమంలో నాగరాజు విషపూరిత మందు సేవించి ఆదివారం రాత్రి గాడ ఇంట్లో నిద్రలో ఉన్న భార్య లక్ష్మి నీ టవల్ తో గొంతు నలిమి హతమార్చినట్లు తెలిసింది, భార్య చనిపోయిన తర్వాత భర్త నాగరాజు కూడా అదే ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఈ ఘటన సోమవారం తెల్లవారు వెలుగులోకి రావడంతో సంఘటన స్థలానికి మల్యాల సిఐ రాజ్ కుమార్, మల్యాల ఎస్సై సందీప్ చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు, అయితే ఈ దారుణానికి గల కారణాలపై పోలీసులు లోతుగా విచారణ ప్రారంభించారు, భార్యను హత్య చేసి భర్త కూడా ఆత్మహత్య చేసుకోవడం సంచలనం రేపింది, కాగా ఈ సంఘటనలో తల్లిదండ్రులను కోల్పోయిన దత్తత బాలుడు అనాథగా మిగిలాడు, ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది, ఇదిలా ఉండగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించినట్లు మల్యాల సిఐ మాదాసు రాజకుమార్ వెల్లడించారు.

# ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**పారములు త్వరగా సేకరించి ఆన్లైన్ చేయాలి**

**పారములు అందజేయని వారి పేర్లు ఓటర్ లిస్టులో ఉండవు**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్ పై సేకరణ పురోగతిని సమీక్షించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత పాల్గొన్నారు. జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ (గణన) ఫారమ్‌ల పంపిణీ, సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు... ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఎన్యూమరేషన్ ఫారమ్‌లను బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) మాత్రమే ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరుకు నేరుగా పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి అర్హత గల ఓటరుకు రెండు ఎన్యూమరేషన్ ఫారమ్‌లు అందజేయాలని సూచించారు.బూత్ స్థాయి ఏజెంట్లు (బి ఎల్ ఓ లు) కేవలం ఓటర్లను గుర్తించేందుకు మాత్రమే సహకరించాలని, ఫారమ్‌ల పంపిణీ లేదా సేకరణలో వారు పాల్గొనరాదని స్పష్టం చేశారు.అలాగే, పంపిణీ చేసిన ఫారమ్‌లను ఓటర్లు పూర్తిగా నింపిన అనంతరం బి ఎల్ ఓ లు లు తిరిగి ఇంటింటికీ వెళ్లి వాటిని సేకరించాలని, సేకరించిన ఫారమ్‌లను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజ్ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ను తీలివీకు తిరిగి అందజేయని పక్షంలో సంబంధిత ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదు చేయబడదని ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లందరూ ఈ ప్రక్రియలో పూర్తి సహకారం అందించి, తమ వివరాలను సకాలంలో సమర్పించడం ద్వారా ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు అయ్యేలా చూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల , కోరుట్ల, మెట్ పల్లి ఆర్.డి.ఓ లు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహారావు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు



**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలం కనగర్తి గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం కనగర్తి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాల కార్యక్రమానికి వచ్చిన విప్పు చింతకుంట విజయ రమణారావును గ్రామ సర్పంచ్ స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు అనంతరం విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా పడి పాడి పంటలు పండాలని ప్రజలందరిపై శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కృప ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి కుమార్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, సదయ్య, పలు గ్రామాల సర్పంచ్లు,ఉపసర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో భూమి కాజేయాలన్న యత్నం విఫలం.. ఐదుగురు అరెస్ట్

### ఫోర్జరీ పత్రాలతో స్థలాల రిజిస్ట్రేషన్.. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు....

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త**



వేములవాడ రూరల్ మండల పరిధిలోని నూకలమర్రి గ్రామపం చాయతీలో గ్రామపంచాయతీ కార్యదర్శి పేరిట నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి స్థలాల రిజిస్ట్రేషన్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం, నూకలమర్రి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాములు అనే వ్యక్తికి ఒక పాత ఇంటితో పాటు సుమారు 16 గుంటల స్థలం ఉంది. రాములుకు మొదటి భార్య ద్వారా మల్లేశం, ప్రవీణ్ అనే ఇద్దరు కుమారులు ఉండగా, రెండో భార్య చంద్రవ్వకు లత, సాగర్ అనే ఇద్దరు సంతానం ఉన్నారు. రాములు మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు ఆస్తిని తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రయత్నించారు.అయితే ఆ స్థలం రాములు పేరిట పట్టాదారు రికార్డుల్లో లేకపోవడంతో రిజిస్ట్రేషన్ సాధ్యం కాదని డాక్యుమెంట్ రైటర్లు సూచించారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని చెప్పడంతో, తాళ్లపల్లి సాగర్, తాళ్లపల్లి లత, చంద్రవ్వలు అప్పటి గ్రామపంచాయతీ కార్యదర్శి రమను సంప్రదించారు. అయితే ఆమె కేవలం నోద్యూ సర్టిఫికెట్ మాత్రమే జారీ చేసి, స్థలం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వలేనని స్పష్టం చేశారు.తరువాత తమకు పరిచయమైన గుడిసె విష్ణువర్ధన్ సహకారంతో నకిలీ గ్రామపంచాయతీ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, వేములవాడలోని అభినవ్ డాక్యుమెంట్ కార్యాలయంలో పత్రాలు తయారు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఆ నకిలీ ధ్రువీకరణ పత్రాన్ని ఉపయోగించి 2026 ఏప్రిల్ 15న 969 గజాల స్థలాన్ని తాళ్లపల్లి సాగర్ పేరిట గిఫ్ట్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయగా, అనంతరం 2026 ఏప్రిల్ 22న మిగిలిన 968 గజాల స్థలాన్ని తాళ్లపల్లి లత పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసులో తాళ్లపల్లి సాగర్, తాళ్లపల్లి లత, తాళ్లపల్లి చంద్రవ్వ, గుడిసె విష్ణువర్ధన్, మంద అభినయ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు మరియు కేసుకు సంబంధించిన పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కేసు దర్యాప్తులో సహకరించిన వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం మరియు పోలీసు సిబ్బందిని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

# ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకెనపల్లి సర్పంచ్

### గ్రామాభివృద్ధి అంశాలపై వినతి



**అంతర్గాం, ప్రభాతవార్త:** ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతిసుధాకర్ సోమవారం పెద్దపల్లి రెవెన్యూ డివి జనల్ అధికారి (ఆర్డీఓ)ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరిం చిన ఆర్డీఓకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆకెనపల్లి గ్రామ అభివృద్ధికి పరిపాలనా పరంగా అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, రెవెన్యూ సంబంధిత సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలను వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలకు ప్రభుత్వం నుంచి లభించే నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని సర్పంచ్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్డీఓ సానుకూలంగా స్పందిస్తూ, నిబంధనల మేరకు గ్రామానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సాంకేతిక నిపుణుడి పోస్ట్ కై దరఖాస్తులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా జాతీయ క్షయ నిర్మూలన పథకం క్రింద జగిత్యాల జిల్లాలో ఖాళీగా ఉన్న ఒక ప్రయోగశాల సాంకేతిక నిపుణుడి పోస్టును ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ఈ నియామకానికి సంబంధించిన పూర్తి నోటిఫికేషన్ వివరాలు,దరఖాస్తు ఫారమును సైట్ నందు పొందపరిచారు. దరఖాస్తులను వచ్చే నెల ఒకటో తేదీ ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి ఎనిమిదో తేదీ సాయంత్రం 5 గంటల లోపు జగిత్యాల లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో రెండో అంతస్తులో గల రూమ్ నంబర్ 226 లో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందజేయాలి.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య



**గొల్లపల్లి, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర మానసిక వేదనకు గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన గొల్లపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.గొల్లపల్లి గ్రామానికి చెందిన అనవేని లక్ష్మణ్ (55) పెద్దపల్లి జిల్లా ధర్మారం తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గత మూడు సంవత్సరాలుగా పక్షవాతంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురై జీవితంపై విరక్తి చెందిన ఆయన, ఆదివారం రాత్రి తన ఇంటి సమీపంలోని మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి కుమారుడు సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

### బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డి. శ్రీధర్‌ను ఘనంగా సన్మానిం చారు.అనంతరం ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు మనుషుల రూపంలో ఉన్న దేవుళ్లని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అవార్డులు సాధించి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష, జిల్లా ఉపాధ్యక్షుడు కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవేని స్వప్న, కోమటిపల్లి సదానందం పాల్గొన్నారు.




# రైతు కళ్లేదుటే కాడెద్దు ..మృత్యువాత

### కరెంటు షాక్ తగిలి మూగజీవి బలి

### అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న రైతు ..రామన్నపేటలో ఘటన



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** రైతు కళ్లేదుటే కరెంటు షాక్ తగిలి కాడెద్దు మృతిచెందింది. అప్పటి దాక అరకలో ఆసరాగా నిలిచిన కాడెద్దులో ఒక ఎద్దు విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృత్యువాత చెందడంతో ఆరైతు గుండెలు విలిసిల్లేలా రోదించారు. ఈ విషాదకర ఘటన కోనరావుపేట మండలంలోని రామన్నపేట గ్రామశివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మారుపాక గ్రామానికి చెందిన దుద్దేటి తిరుపతి అనే పేద రైతు రామన్నపేట శివారులో తనకున్న ఐదెకరాల భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో రోజు వారిగా రైతు తనకున్న కాడెద్దును తీసుకోని వ్యవసాయ పనులలో భాగంగా చేనులో పత్తి విత్తనాలు విత్తేందుకు అచ్చు కొట్టెందుకు వెళ్లాడు. ఈక్రమంలో తన కుమారుడైన దుద్దేటి కిషన్ పనులు చేస్తుండగా తన పంట చేనులో ఇనుప కరెంటు స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్‌కు విద్యుత్ సరఫరా అవుతున్నది గమనించలేదు. దీంతో ఓ కాడెద్దు విద్యుత్ వైర్‌కు తగలడంతో షాక్‌కు గురై అక్కడిక్కడే మృతిచెందింది. మరో కాడెద్దు, రైతు కిషన్‌కు కరెంటు షాక్ నుండి తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. కళ్లముందే తన కాడెద్దు విలవిలలాడుతూ ప్రాణాలు విడుస్తుంటే రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. ఎద్దును కాపాడుకోలేక నిస్సహాయ స్థితిలో నిలిచిపోయాడు. గతంలో ఆ ఇనుప పోల్ ప్రమాదకరంగా మారిందంటూ రైతు గతంలో పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల చుట్టూ తిరిగి వేడుకున్న పట్టించుకోలేదని వాపోయాడు. దీంతో సుమారు రూ. 80వేల విలువ గల ఎద్దును బలితీసుకుందని వాపోయాడు. అనంతరం ఘటన స్థలానికి సెస్ అధికారులు, పశువైద్యాధికారులు అక్కడికి చేరుకుని కాడెద్దు మృతిచెందిన తీరును పరిశీలించారు. రైతుకు తగిన నష్టపరిహారం అందిస్తామని భరోసా కల్పించారు.

# కన్నాపూర్‌లో గుడుంబాపై ఉక్కుపాదం

### ముగ్గురు విక్రేతలకు పంచాయతీ నోటీసులు!

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలు ,అక్రమ మద్యం కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామ పంచాయతీ కఠిన నిర్ణయం తీసుకుంది.గ్రామ సభలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం మేరకు గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులకు గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి అధికారిక నోటీసులు జారీ చేశారు.గ్రామ ప్రజల ఆరోగ్యం,యువత భవిష్యత్తు,గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఈ చర్యలు చేపట్టినట్లు పంచాయతీ వర్గాలు తెలిపాయి.గుడుంబా వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతుండటంపై గ్రామ సభలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.నోటీసులు అందుకున్న వారు వెంటనే గుడుంబా వ్యాపారాన్ని నిలిపివేయాలని,లేనిపక్షంలో ఎక్సైజ్,పోలీసు శాఖల ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ స్పష్టం చేసింది.కన్నాపూర్‌ను గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని,అక్రమ మద్యం వ్యాపారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ హెచ్చరించారు.ఈ సంకల్పానికి గ్రామ ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ పెద్దలు, మహిళలు,యువత హర్షిస్తూ స్వాగతించారు.

# కూతురు మృతిపై అనుమానం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**మానకొండూరు, ప్రభాతవార్త:** మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల అనిత (41) అనే వివాహిత ఆత్మహత్య పై, ఆమె భర్తపై అనుమానం ఉందని మృతురాలి తండ్రి కొలిపాక సమ్మయ్య పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేవట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య కూతురును మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల సంపత్ తో వివాహం గత కొన్ని సంవత్సరాల క్రితం జరిపించారు. అనిత సంపత్ దంపత్య జీవితంలో కూతురు కొడుకు ఉన్నారు. తన అల్లుడైన సంపత్ మద్యానికి బానిసై రోజు ఇంట్లో గొడవ పెట్టుకుంటూ, తన కూతుర్ని చిత్ర హింసలు పెట్టేవాడని, పలుమార్లు గొడవలు పడవద్దని, మద్యం తాగవద్దని నచ్చజెప్పినప్పటికీ వినకపోగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయని, దీంతో తన కూతురు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతి విషయంపై పై తన అల్లుడు పై అనుమానం ఉందని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేపట్టారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మానకొండూరు సిఐ శ్రీలత తెలిపారు.

## అత్యంత వైభవోపేతంగా విఘ్నవిమోచక ఆంజనేయ స్వామి ప్రతిష్టాపనోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ విఘ్న విమోచక ఆంజనేయస్వామి నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఇట్టి ప్రతిష్ట కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కాగా ఆలయ ప్రధాన అర్చకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ సేనాపతి ఆచార్య కృష్ణచంద్ర ఎమ్మెల్యేకు స్వామివారి శేష వస్త్రాన్ని బహుకరించి ఆశీర్వచనములు అందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ సంస్కృతి సేవా సమితి బజరంగ్ దళ్ కార్యకర్తలు, వేణుగోపాలస్వామి దేవాలయ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 17 దరఖాస్తులు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమము సోమవారం ఏర్పాటు చేయగా, ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను డివిజన్ స్థాయి అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 17 ఫిర్యాదులు స్వీకరించినట్టు ఆర్డిఓ యల్. జివాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు బావి ఏర్పాటుకు భూమి పూజ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బోరు బావిని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్, వెలమ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జువ్వాడి నర్సింగరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ విద్య, వైద్యంతో పాటు క్రీడాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.నీటి దానం అనేది ఎంతో ప్రాముఖ్యమైనదాన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, వైస్ చైర్మన్ షాహేద్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోత్స్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, నాయకులు అన్నం అనీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు బాధ్యతాయుతంగా పాల్గొనాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్ (ఎస్ఐఆర్ ఓటర్ల పరిశీలన) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తి బాధ్యతగా వ్యవహరించి అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ 30వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజల వివరాల నమోదు ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి ప్రతి అర్హుల వివరాలను తప్పకుండా నమోదు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల**

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుపతి వసంత గంగాధర్ ఆసుపత్రి సుపరేండెంట్ సునీతారాణి లతో కలిసి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరేండెంట్ సునీతారాణి మాట్లాడుతూ దయాలసిస్ పేషంట్ లకు మొదటి అంతస్తులో చికిత్స రూం ఉండడం వలన రోగులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నాడు. గత 8 సంవత్సరాల క్రితం ఆక్సిజన్ ప్లాంట్ మంజూరు ఐనా ఇప్పటి వరకు ఉపయోగంలోకి రాలేదని, ప్రతి రోజు సుమారు 400500 మంది పేషంట్ లు వస్తున్నారని వారికీ సుమారు రూ. 2 లక్షల విలువ గల మందులను పంపణి చేశామన్నారు. ప్రతి నెల 8090 డెలివరీ లను చేయండి జరుగుతుందని, ఇప్పటి వరకు సరైన పరికరాలు లేక పోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఇటీవల రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు మంత్రి గా ఉన్న సమయంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, కాని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాకుండా హడావుడుగా అప్పటి వైద్య శాఖ మంత్రి హరీష్ రావు ఆసుపత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. ఆసుపత్రి రోగులకు నీటి సమస్య ఉన్న విషయాన్నీ ఆసుపత్రి సుపరేండెంట్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మున్సిపల్ చైర్పర్సన్ నూతన బోరును వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహిద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## డీఎస్పీగా ఉద్యోగం సాధించిన విజయ్ కుమార్ కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని కేరళ హైస్కూల్లో విద్యాభ్యాసం పూర్తి చేసి జైల శాఖలో డిఎస్పీగా ఉద్యోగం సాధించిన దురిశెట్టి విజయ్ కుమార్ ను కోరుట్ల సీఐ లక్ష్మీ మ్మనారాయణ, ఎస్ఐ చిరంజీవి, పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. బారీలు ఘనంగా సన్మానించారు. విజయ్ కుమార్ రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించి ఇటీవల జైల్ శాఖలో డీఎస్పీ శాఖలో ఉద్యోగం సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సెలీనా బారీ చైర్మన్ హది తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన రోడ్డు

**ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం**

**ఆందోళనకు దిగిన గ్రామస్తులు**

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని నాలుగో వార్డు కుమ్మరివాడ ప్రధాన దారి అధ్వాన్న స్థితికి చేరుకోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి అత్యంత కీలకమైన ఈ దారి గుంతలమయంగా మారి, ప్రయాణానికి పూర్తిగా ఇబ్బందికరంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. ఈ దారిపై ప్రతిరోజూ రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లడంతో పాటు, గౌడ కులస్తులు తమ ఈత వనాలకు వెళ్లేందుకు వినియోగిస్తున్నారు. గ్రామ ఆరాధ్య దైవమైన శ్రీ ప్రభు రాయుడు దేవాలయానికి వెళ్లే ప్రధాన మార్గం కూడా ఇదే కావడంతో భక్తులు, గ్రామస్థులు నిత్యం ఈ దారిపైనే ప్రయాణిస్తున్నారు. రోడ్డు చాలా ఇరుకుగా ఉండటంతో పాటు మూడు నుంచి నాలుగు చోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. దారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం కూడా ప్రమాదకరంగా ఉండటంతో ఇటీవల ఓ ట్రాక్టర్ రోడ్డు దుస్థితి కారణంగా అదుపు తప్పి స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో కొంతసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యను నూతన గ్రామ పాలకవర్గం, గ్రామ కార్యదర్శి, సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నప్పటికీ నిరక్ష ్య ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, రైతులు, స్థానిక మహిళలు ఏకమై శిథిలమైన దారి వద్ద కొద్దిసేపు నిరసన చేపట్టి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే గుంతలను పూడ్చి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని సురక్షి త ప్రదేశానికి మార్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్ అధికారులు, గ్రామ పాలకవర్గం స్పందించి దారిని అత్యవసరంగా మరమ్మతు చేసి, ప్రజలకు సురక్షి త రాకపోకలు కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29, ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్ల



మంజూరు, పింఛన్లు, భూ వివాదాలకు సంబంధించిన పలు దరఖాస్తులను ప్రజలు కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, జూన్ 29, ప్రభాతవార్త**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన రామటెంకి రాజమల్లు తన తండ్రి నుంచి ఆధీనంలో ఉన్న ఇల్లు, పెరడును కొంతమంది అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంత వాసులు గుడిపేటలోని కేంద్రీయ విద్యాలయంకు వెళ్లే ఆర్.టి.సి. బస్సు సేవలను రామకృష్ణాపూర్ వరకు పొడిగింపు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన గొర్రె శ్రీనివాస్ తనకు లొంగిపోయిన మావోయిస్టుల కోటాలో కేటాయించిన స్థలం కబ్జాకు గురైనందున తగు చర్యలు తీసుకొని భూమిని తిరిగి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామానికి చెందిన బోయిని లచ్చయ్య తన భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కాడం బీరయ్య తమ గ్రామంలోని కురుమ గూడెంలో మురుగు కాలువలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన ఉప్పరి ఆశ్రిత తనకు సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని వల్లభాయినగర్ కు చెందిన వెల్దండి మల్లేశ్వరి తన భర్త మరణించినందున ఆయన పేరిట ఉన్న పింఛన్ తన పేరిట మార్చి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 48 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె హరిత

**కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 29, ప్రభాతవార్త :**

ప్రజావాణికి వస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు ఎక్కడ కూడా పెండింగ్ లేకుండా చూడాలన్నారు. శాఖల వారిగా ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా సిర్పూర్(టి) మండలం లక్ష్మీపూర్ బెంగాలీ క్యాంపుకు చెందిన తీతీ మండల్ తనకు దివ్యాంగుల పెన్షన్ కావాలని, తిర్యాని మండలం గోయగాం గ్రామానికి చెందిన అడ జంగు తన భూమి ఇతరులు అక్రమంగా కబ్జా చేసుకుని సాగు చేస్తున్నారని తనకు న్యాయం చేయాలని, కాగజ్నగర్ మండలం ఓల్డ్ కాలనీకి చెందిన మహమూద ఫాతిమా తనకు 14వ వార్డులో అంగన్వాడి టీచర్ గా బదిలీ చేయాలని, జిల్లా కేంద్రంలోని



జనకాపూర్ కు చెందిన దుర్గం దుర్గాబాయి తన అనుమతి లేకుండా తన భూమిలో విద్యుత్ స్తంభాలు వేశారని, వాటిని తొలగించాలని, రెబ్బెన మండలం రాజారం గ్రామానికి చెందిన కాటుకూరి అంజయ్య తాను సాగు చేసుకుంటున్న భూమిని అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని తనకు న్యాయం చేయాలని, ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామానికి చెందిన కోట మొండయ్య తనకు చెందిన భూమి ఓపెన్ కాస్ట్ గనిలో పోయిందని తనకు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సుద్దపెల్లిలో ప్రైవేట్ స్కూల్ వ్యాన్లను అడ్డుకున్న గ్రామస్థులు

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

సుద్దపెల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ అయితర వేణి లక్ష్మణ్, ఉపసర్పంచ్ కస్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు సాగర్, జమున, మహేందర్, స్వామి, భూమేష్, లక్ష్మణ్, గంగవ్వ రెడ్డి, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు కలిసి ప్రైవేట్ స్కూల్ వ్యాన్లను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అయితర వేణి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఇప్పటి నుంచి సుద్దపెల్లి గ్రామానికి ప్రైవేట్ స్కూల్ వాహనాలు రాకూడదని గ్రామ సభ లో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలకు సర్పంచ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ అయితర వేణి లక్ష్మణ్, ఉపసర్పంచ్ కస్తూరి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు సాగర్, జమున, మహేందర్, స్వామి, భూమేష్, లక్ష్మణ్, గంగవ్వ రెడ్డి, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### బైపాస్ రోడ్డు సర్వేను

# అడ్డుకున్న రైతులు

**భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని ఆగ్రహం**

**పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ స్థలం మార్పుపై నిరసన**

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



బైపాస్ రోడ్డు నిర్మాణానికి మొదట శిలాఫలకం వేసిన చోట కాకుండా మరోచోట సర్వే ఎలా చేస్తారని పెద్దపల్లిలో సోమవారం రైతులు అధికారులను అడ్డుకున్నారు. తమ భూములను బలవంతంగా లాక్కుంటే ఊరుకునేది లేదని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డును పెద్దకల్వల నుండి అప్పన్నపేట వరకు నిర్మించాలని అధికారులు మొదట ప్రతిపాదించారు. దీనికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రత్యేక నిధులు మంజూరు చేయించడంతో ఇటీవల రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన కూడా జరిగింది. అయితే, గతంలో ప్రతిపాదించి శంకుస్థాపన చేసిన ప్రాంతంలో కాకుండా, వేరే చోట బైపాస్ రోడ్డు వేసేందుకు సర్వే అధికారులు సోమవారం అక్కడికి వెళ్లారు. విషయం తెలుసుకున్న బాధిత రైతులు సర్వే పనులను అడ్డుకుని అధికారులను నిలదీశారు. మొదట ఒకచోట శంకుస్థాపన చేసి, ఇప్పుడు తమ పంట భూముల్లో సర్వే చేయడం ఏంటని మండిపడ్డారు. అధికారులు అక్రమంగా భూములు లాక్కోవాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అవగాహన

**21వ వార్డులో ఇంటింటికీ తిరిగి ఫారాల పంపిణీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం వార్డులో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు, సవరణలకు సంబంధించిన ఫారాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డులో ఓటు హక్కు లేని వారిని గుర్తించి కొత్తగా దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) అజితతో పాటు వార్డు మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి రాంబాబు**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** ప్రతి పేద విద్యార్థికి విద్య భారం కాకూడదు అనే లక్ష్యంతో 2014లో స్థాపించబడిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 12 ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యాభి వృద్ధికి నోటుబుక్కులు పెన్నులు అందజేయడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మైలారపు రాంబాబు పేర్కొన్నారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని రేగుంటలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 26 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని రాంబాబు చేతుల మీదుగా ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం నోటుబుక్కులు పెన్నులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి మైలారపు రాంబాబు, ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, , కౌన్సిలర్ అజయ్, చింటూ ప్రశాంత్, రిషి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు నవీన్**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ పేర్కొన్నారు. సోమవారం మెట్‌పల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ నాయకత్వంలో, బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనుప్ రావు ఆదేశాల మేరకు పట్టణ శాఖ అధ్యక్షుడు దొనికెల నవీన్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా దొనికెల నవీన్ మాట్లాడుతూ, ఎంపీ ధర్మపురి అరవింద్ నాయకత్వంలో పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, నిబద్ధతతో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో పార్టీ విస్తరణకు కృషి చేసి, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో కమలం జెండాను విజయవంతంగా ఎగురవేసే లక్ష్యంతో కార్యవర్గం పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

## జువ్వాడికి చక్కరతో తులాభారం

**కొండస్వామి కి మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ నాయకుడు**



**. మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కు మండలం లోని జగ్గాసాగర్ కొండస్వామి దేవాలయం ఆవ రణలో జువ్వాడి అభిమాని సోమవారం చక్కరతో తులాభారం వేసి మొక్కులు చెల్లించుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. తమ నాయకునికి నామినేటెడ్ పదవీ కొండస్వామి ఆలయంలో చక్కర తో తులాభారం వేయిస్తానని మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పిడుగు తిరుపతి రెడ్డి మొక్కు కోవడం జరిగిందని తెలిపారు.అనుకున్నట్లు జువ్వాడికి నామి నేటెడ్ పదవీ రావడంతో మొక్కులు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్,ఉప సర్పంచ్ చిన్నయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగిటి రాజేందర్,నాయకులు ఆకుల లింగారెడ్డి,మాసుల ప్రవీణ్,తిపిరెడ్డి అంజిరెడ్డి, కొండస్వామి ఆలయ సభ్యులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలి

**అచ్చ విజయ భాస్కర్**



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** వేసవి సెలవుల సమయంలో ప్రభుత్వం అప్ప గించిన జనాభా లెక్కల విధులను బాధ్యతా యుతంగా పూర్తి చేసిన ఉపాధ్యా యులకు ఇప్పటి వరకు గౌరవ వేతనం విడుదల కాకపోవడం బాధాకరమని ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అచ్చ విజయ భాస్కర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అప్ప గించిన విధులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థ వంతంగా నిర్వహించిన ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారికి రావలసిన గౌరవ వేతనాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సర్పంచును పరామర్శించిన కృష్ణారావు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



మండలంలోని యామాపూర్ సర్పంచ్ కనుక నాగేశ్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం పరామర్శించారు. నాగేశ్ తండ్రి గత కొద్ది రోజుల క్రితం మరణించగా నాగేష్ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అనంతరం ఆయన మృతి చెందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు మురికి కాలువలకు నిధుల మంజూరు చేయాలని వినతి.

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:**



సిసి రోడ్లకు మురికి కాలువలకు నిధుల మంజూరు చేయాలని జువ్వాడి నర్సింగరావుకు సోమవారం జువ్వాడి భవన్ లో ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని 7వ వార్డు లోని హనుమాన్ నగర్, ఇస్లాంపుర లలో డ్రైనేజీ లేక వార్డు ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు డ్రైనేజీ లేకపోవడం వలన మురికి నీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసం అయి సీజనల్ వ్యాధులు వస్తున్నాయి. అంతే కాకుండా హనుమాన్ నగర్ మరియు ఇస్లాంపురలో సిసి రోడ్డు ధ్వంసం అవడం వలన ఆ దారిలో వెళ్ళే వాహనదారులకు, మహిళలకు, చిన్న పిల్లలకు ఇబ్బందికి పడుతునారు కొన్ని ఏరియాలలో అసంపూర్తిగా కొన్ని వీధులలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు మురికి కాలువలకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయ విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాజాల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మైలారపు రాంబాబుకు ఘన సన్మానం

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :**





తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన అదనపు కార్యదర్శిగా నియమితులైన మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబును పలు సంఘాల ప్రతినిధులు సోమవారం ఘనంగా సన్మానించారు. వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, కార్యదర్శి డి. రమేష్, కోశాధికారి బండారి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి ఆమెటి సందీప్, సహాయ కార్యదర్శి మంచాల రాజేష్ తదితరులు రాంబాబును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే స్థానిక మురళీ కృష్ణ ఆలయంలో పౌర్ణమి అన్నదాన సేవా సమితి కార్యవర్గం ఆధ్వర్యం లో మురళీకృష్ణ ఆలయ వ్యవస్థాపకులు, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సమక్షంలో రాంబాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర స్థాయిలో ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి మరింత కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

## ట్రాక్టర్ దొంగతన్న కేసులో నిందితుల అరెస్ట్

**ట్రాక్టర్,ద్విచక్ర వాహనం స్వాధీనం. సిఐ సురేష్ బాబు.**



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో కాటిపల్లి మోహన్ రెడ్డికి చెందిన ట్రాక్టర్ దొంగతనం కేసులో ఇరువురు నిందితులను అరెస్ట్ చేసి,ట్రాక్టర్,దొంగతనంకు ఉపయోగించిన ద్విచక్రవాహం స్వాధీనం చేసుకుని,రిమాండ్ కు తరలించినట్లు సిఐ సురేష్ బాబు సోమవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. పట్టణంలోని సిఐ కార్యాలయంలో ఎస్ఐ కిరణ్ కుమార్ తో కలిసి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి కి చెందిన ట్రాక్టర్ ఈనెల 17న దొంగతనానికి గురైనట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సాంకేతిక ఆధారాలతో విచారణ నిర్వహించగా..నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి హరీష్ ట్రాక్టర్ దొంగిలించి,ఆరపేటకు చెందిన సానికొమ్ము శ్రీకాంత్ రెడ్డి కి ట్రాక్టర్ ను విక్రయించడానికి చూపించిన తరుణంలో పోలీసులు గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు.ఇట్టి కేసులో పోలీసు సిబ్బంది విశాల్, విజయ్,ప్రణయ్,సుదర్శన్ లను సి ఐ అభినందించారు.

## కడుపునొప్పి బాధ భరించలేక గృహిణి ఆత్మహత్య

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



కడుపునొప్పి బాధ భరించలేక గృహిణి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామములో చోటు చేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం నామాపూర్ గ్రామానికి చెందిన జూకంటి సులోచన (60) గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ శనివారం పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో వుండగా అది గమనించిన కుటుంబ సభ్యులు హుటహుటీన సిద్దిపేట లోనీ ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై జ్యోతి తెలిపారు. భర్త సుధాకర్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె లు వున్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలను స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజన సౌకర్యాలను పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం, వసతి, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు నమోదులు, స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు నాణ్యతతో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా విధులు నిర్వర్తించాలని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాసంతిదేవి చారిటబుల్ ట్రస్ట్ సాయం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని దాచారం ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వాసంతి చారిటబుల్ ట్రస్ట్ పేర సోమవారం స్కాలర్ షిప్ లు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన గత సంవత్సరం 202526 పద వతరగతిలోఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన ముగ్గురికి విద్యార్థులకు ఒక లక్ష రూపాయలు ఒక లక్ష అందించారు. ప్రథమ స్థానం పొందిన హర్షిత కు 50 వేలు, ద్వితీయ స్థానం జస్వంత్ 30 వేలు, తృతీయ స్థానం పొందిన విద్యార్థి అక్షిత కు 20 వేలు అంచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు మాట్లాడుతూ వారి అమ్మ గారి జన్మదినం సందర్భంగా వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్ వెంకట రామారావు ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ ద్వారా స్వంత గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం తో విద్యార్థులకు అందించడం అదృష్ట మన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ భాద్యులు, ప్రధ నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెన్స్ డేలో 26 ఫిర్యాదుల స్వీకరణ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను అదనపు ఎస్పీ చంద్రయ్య స్వీకరించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ బాధితుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అదనపు ఎస్పీ తెలిపారు.

## సహకార సంఘం ఆవరణలో జెండా ఆవిష్కరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

సహకార వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో సోమవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్యాక్స్ ఉపాధ్యక్షులు గొడుకు తిరుపతి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామీణాభివృద్ధిలోసహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు సహకార సంఘాలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీ ఈ వో రవీందర్, సంఘం డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థిగా మారి.. పాఠాలు విని

**ఎల్లారెడ్డిపేట, జూన్ 29**



నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్గి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సూర్యాపేట, జూన్ 29:**

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వానాకాలం వనమహోత్సవం లక్ష్యాలను ప్రతి శాఖ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి మొక్కల నాటకం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించడంలో మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు పోలీసు శాఖ చేసిన కృషిని ఆయన అభినందించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో డ్రగ్స్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని, రోడ్డు భద్రతపై సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జాతీయ రహదారి65తో పాటు కూడకూడ రోడ్డులో పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని పేర్కొంటూ, సంబంధిత కాంట్రాక్టర్లకు ఎన్‌హెచ్65 అధికారులు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాత పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, కొత్తగా వచ్చే దరఖాస్తులను వెంటనే నమోదు చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ స్థాయి ప్రజావాకారులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## బీడీ కార్మికులకు రూ. 4,016 జీవన భృతి అమలు చేయాలి

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**



ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీడీ కార్మికులకు తక్షణమే రూ. 4,016ల జీవన భృతి (ఆసరా పెన్షన్) అమలు చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ పెన్షన్‌ను రూ. 6,000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ బీడీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి బీడీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే బీడీ కార్మికులందరికీ రూ. 4,016 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉత్తర తెలంగాణలోని ప్రతి ఇంటా బీడీ కార్మికులు ఉన్నారని, ఎన్నికల్లో వారి ఓట్లే కీలకం అన్న విషయాన్ని పాలకులు మరువొద్దన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా పీఎఫ్ పెన్షన్ పెంచకుండా కాలయాపన చేస్తూ కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తోందని రమేష్ మండిపడ్డారు. వేలాది కోట్ల రూపాయల కార్మికుల నిధులు ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికీ, పీఎఫ్ పెన్షన్ పెంచకుండా ఆ సొమ్మును బడా కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోందని ఆరోపించారు. అధికార కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించకుంటే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురం పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు లక్ష్మణ్, జిందం కమలాకర్, నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, జవ్వాజి విమల, అన్నదాత గణేష్, దాసరి రూప, గుంటి అనిల్, బెజిగం సురేష్, ఆడెపు రజిత, పిల్లి జాను, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు

## సర్(ఆ్.ఆ) పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న స్వామి

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



సర్ పై ముస్తాబాద్ పట్టణములో 253 పోలింగ్ బూత్ స్టేషన్ పరిధిలో పోతూగల్ రోడ్డు ఏరియాలో బూత్ స్థాయి అధికారి నరసిములుతో కలిసి బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేస్తూ సర్(సమ్మరీ ఇంటెన్సివ్ రివిజన్) పై సోమవారం అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యుమరేషన్ పారము అర్థం కానిచో మరల బూత్ స్థాయి అధికారి ఇంటికి వచ్చే వరకు పారమూ నింపవద్దని, తప్పులు నింపితే ఎన్నికల నిబంధనల ప్రకారం మరో ఫామ్ నింపరాదనీ, వైట్ నరీ కుడా వాడరాదని, బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్లతో 'సొంతింటి' వెలుగులు

**ఆపదలో ఉన్నవారికి 'నేనున్నానంటూ' భరోసా!**

**బీర్పూర్ పర్యటనలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. నిత్యం జనంలోనే ఉంటూ, ప్రజా సేవకంటే మిన్నయైనది ఏదీ లేదని నమ్ముతూ, నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలే శ్వాసగా బతుకుతున్న నిజమైన ప్రజా నాయకుడు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్థానిక ప్రజలతో ఎంతో ఆప్యాయంగా మమేకమయ్యారు. ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా, ఏ శుభకార్యం జరిగినా నేనున్నానంటూ ముందుండే సంజయ్ కుమార్ మండల కేంద్రంలో కలమడుగు సంధ్యారాణిరాకేష్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు, అలాగే నరసింహుల పల్లె గ్రామానికి చెందిన సుధ శైలజ (కీ.శే. శ్రీనివాస్) ల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, ఆ ఇళ్లకు కొత్త వెలుగులు తెచ్చిన నూతన గృహస్థులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, సంప్రదాయబద్ధంగా చీరలను కానుకగా అందజేశారు. అలాగే, బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన చీర్నేని బుచ్చన్న కొద్ది రోజుల క్రితం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకుని చలించిపోయిన సంజయ్ కుమార్.. వెంటనే బుచ్చన్న నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి కొండంత ధైర్యం చెప్తూ, మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం రేకులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి సంజయ్ కుమార్ హాజరుకాగా, గ్రామస్థులు డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంజయ్ కుమార్ ని గ్రామస్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ప్యాక్స్ చైర్మన్ నవీన్ రావు, సర్పంచ్‌లు హరీష్, సుశీన్, శేఖర్, మాజీ సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ సత్తెమ్మ, మల్లేశం, వార్డు సభ్యులు, మండల సర్పంచులు రంగు లక్ష్మణ్, రాజ్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ నారాపక రమేష్, రామకిష్టు గంగాధర్, మేడి రాజన్న, శీలం రమేష్, గంగరాజం, సుధ నారాయణ, మెరుగు రాజేశం, సాగర్, ఆదేపు రవి, అనిల్, రాజు, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కలను నిజం చేస్తాం

**●ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామానికి చెందిన బొర్రగల్ల సుస్మిత శ్రీనివాస్, జాబితాపూర్ గ్రామానికి చెందిన ఎగోలపు హేమలత రాజు, పోలాస గ్రామానికి చెందిన వడ్లూరి రాజమ్మ నర్సయ్య, తక్కలపల్లి గ్రామానికి చెందిన మేసు లక్ష్మి రాజా నర్సయ్య, గుల్లపేట్ గ్రామానికి చెందిన గంగిపెల్లి గౌతమి శ్రీనివాస్ ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, సాంప్రదాయబద్ధంగా చీరను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్ల నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు బీటీ రోడ్ల పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరయ్యాయని, వీటితో గ్రామాలకు మహర్దశ రాబోతుందని అన్నారు. తక్కలపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరయ్యాయని, పట్టణ ప్రాంతంలో ఇప్పటికే 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం వల్ల, ఈ విడతలో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుతం ఎల్ 3 జాబితాలో ఉన్న లబ్ధిదారులు ఇప్పుడే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిధుల మంజూరులో స్వల్ప ఆలస్యం జరుగుతుందని, సమస్య తీరిన వెంటనే నిధులు విడుదలవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, సర్పంచ్‌లు మిల్కూరి శంకర్, శంకర్ రెడ్డి, వడ్లూరి శంకరవ్వ, శేఖర్ రెడ్డి, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, చిర్ర నరేష్, అంకం సతీష్, హనుమాన్ రెడ్డి, కృష్ణ, రమణ రెడ్డి, రాజా శేఖర్ రెడ్డి, గంగారెడ్డి, సురేందర్ రెడ్డి, రాజి రెడ్డి, వెంకటేష్ రాజన్న, రామ్, శంకర్ తిరుపతి జయరాం, సురేష్ తదితర ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో



పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

# స్వర్ణ కారుల రక్షణకై పటిష్ట చర్యలు చేపట్టాలి

**జగిత్యాల టౌన్, ప్రభాత వార్త.** స్వర్ణ కారుల రక్షణకై పటిష్ట చర్యలు చేపట్టాలంటు జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు మూగల మారుతి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనేటి సమాజంలో పోటీతత్వం పెరిగి మరియు కార్పొరేట్ యజమానుల కబంధ హస్తాల నుండి స్వర్ణకార వృత్తిని సంరక్షించుకోలేక చేతివృత్తిని ప్రధాన జీవనం సాగిస్తున్న స్వర్ణకా రుల పరిస్థితిలు చాలా దయనీయస్థితికి చేరుకున్నాయనీ అన్నారు .ఈ పరిస్థితుల్లో స్వర్ణకారుల నాదుకోవడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా స్వర్ణకారులకు అవసరమయ్యే అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వృత్తిదారులను ఆదుకోవాలని అన్నారు. కంటి చూపు మందగించి పనిచేయని స్థితిలో ఉన్న పేద స్వర్ణకారులను గుర్తించి వారి జీవన భ్రుతి కై నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. దొంగ బంగారం కేసులలో పోలీసుల వేధింపుల గురవుతున్న స్వర్ణకారుల రక్షణకై పటిష్ట చర్యలు ఏర్పరచి బూటకపు రికవరీలను నిలిపివేయాలన్నారు ఈ కార్యక్రమానికిజిల్లా విశ్వబ్రాహ్మణ (పంచదాయి) సంఘ అధ్యక్షులు టీ వి సత్యం పాల్గొన్నారు.

**జగిత్యాల వార్త**

# ఉపాధి హామీ నిధుల్లో తీవ్ర వివక్ష

**కలెక్టర్‌కు జగిత్యాల రూరల్ సర్పంచ్‌ల వినతి!**

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామపంచాయతీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష జరుగుతోందని ఆరోపిస్తూ పలువురు గ్రామ సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీలకే వరుసగా కోట్ల రూపాయల విలువైన పనులు మంజూరు చేస్తూ, మరికొన్ని గ్రామాలను పూర్తిగా విస్మరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పక్షపాత వైఖరి వల్ల సిమెంట్ కాంక్రీట్ రోడ్లు, డ్రైనేజీలు, చెక్‌డ్యాంలు, నీటి సంరక్షణ వంటి కీలక మౌలిక సదుపాయాల పనులు నిధుల లేమితో నిలిచిపోయాయని, దీనివల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోవడంతో పాటు గ్రామాల అభివృద్ధి పూర్తిగా దెబ్బతింటోందని వివరించారు. ప్రభుత్వ పథకాలు రాజకీయాలకు అతీతంగా, గ్రామాల అవసరాలు, జనాభా, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా అందాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాలపైనే "సవతి తల్లి ప్రేమ" చూపడం తగదని, జిల్లాలోని అన్ని పంచాయతీలకు సమాన న్యాయం చేస్తూ పెండింగ్‌లో ఉన్న పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు, నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచ్‌లు పొట్టవతిని సతీష్, రాజేందర్, సురేందర్, గంగన్న, మహేష్, పల్లి లక్ష్మి, రవి, కవిత, స్వామి రెడ్డి, వంశీ, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం.. గ్రామానికి వెలుగులు పంచిన ఉపసర్పంచ్!

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేళ గ్రామ ఉపసర్పంచ్, బీర్‌పూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు దగ్గుల వీరేశం గొప్ప ఉదారతను చాటుకున్నారు. తన తండ్రి కీ.శే. శ్రీ దగ్గుల పెద్ద మల్లయ్య గారి జ్ఞాపకార్థం మంగేళ గ్రామ పంచాయతీకి రెండు అధునాతన 120 వాట్ల ఫ్లడ్ లైట్లను ఆయన సొంత ఖర్చులతో విరాళంగా అందజేశారు. కన్నతండ్రిపై భక్తిని, ఊరిపై ఉన్న మమకారాన్ని చాటుకుంటూ పదవిలో ఉంటూ కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, కన్నతండ్రి స్మరణలో గ్రామానికి వెలుగులు పంచేలా ఆయన చేసిన ఈ సహాయం ఎంతో ఆదర్శవంతమైనదని, స్ఫూర్తిదాయకమని గ్రామస్తులు కొనియాడారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బనక సతీష్, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా వినోద్ పాల్గొని ఉపసర్పంచ్ వీరేశం చేతుల మీదుగా లైట్లను స్వీకరించి, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బసనవేణి రాజవ్వ, చుంచు వనిత, పసే రాజేశ్వరి, గురునాథం మల్లారెడ్డి, గురునాథం నరేష్, దుంపేట మల్లేశం, దుంపేట వెంకటేష్, నారపాక అనిల్, నారపాక రాజులతో పాటు పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపసర్పంచ్ వీరేశాన్ని అభినందించారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**



ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 225 దరఖాస్తులు వచ్చాయి. అందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 102, కరీంనగర్ నగరపాలికకు 62 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు, ప్రజావాణి దరఖాస్తులను ఆరోహణ క్రమంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హాస్టళ్లలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, గతంలో ప్లాంట్లను మరమ్మత్తు చేసిన ఏజెన్సీల వివరాలతో గూగుల్ షీట్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాజ సేవ, ఆపదలో ఉన్నవారికి సాయం అందించేందుకు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే జిల్లా సభ్యత్వ నమోదులో ముందు ఉండేలా ఉద్యోగులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు.. రిమాండ్.. ఎసిపి మాధవి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి-అంకుషాపూర్ గ్రామాల మధ్య శనివారం రాత్రి అంకుషాపూర్ గ్రామానికి చెందిన పైతరి మొగిలిని (45) గుర్తు తెలియని వ్యక్తులు ఇనుపరాడ్‌తో తల పగులగొట్టి హత్య చేసిన సంఘటన జమ్మికుంట మండలంలో కలకలం రేపింది. శనివారం రాత్రి గ్రామస్తుల అందించిన సమాచారంతో జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణగౌడ్, ఆయన బృందం రెండు గ్రూపులుగా విడిపోయి 24గంటల వ్యవధిలోనే నిందితున్ని గుర్తించడంలో జమ్మికుంట పోలీసులు విజయం సాధించారు. ఈ మేరకు సోమవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, సిఐ రామకృష్ణగౌడ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. శనివారం రాత్రి పీరిల పండుగ ఉత్సవాలను తిలకించి రాత్రి పొద్దుపోయాక సైకిల్‌పై మృతుడు మొగిలి ఇంటికి వెళ్తున్న తరుణంలో పాత కక్షలను దృష్టిలో పెట్టుకున్న గంగారపు మహేష్ మొగిలిని పసిగట్టి హతమార్చాలని ఇనుపరాడ్ తీసుకుని మార్గమధ్యంలో మాటు వేసి వెనుక వెళ్లి ఇనుపరాడ్‌తో తలపగులగొట్టినట్లు నిందితుడు మహేష్ పోలీసుల విచారణలో వెల్లడించినట్లు ఎసిపి మాధవి విలేకరులకు వెల్లడించారు. మహేష్ తన వ్యవసాయ భూమి సమీపంలో కౌలుకు వ్యవసాయం చేస్తున్న మహిళతో తనకు సన్నిహిత సంబంధం ఉందని, మృతుడు మొగిలి ఆ మహిళను చాలా కాలంగా వేదిస్తున్నాడని, ఈ సంఘటనపై గతంలో పోలీస్ స్టేషన్‌లో సదరు మహిళతో ఫిర్యాదు చేయించానని, జైలుకు వెళ్లి వచ్చిన మృతుడు మొగిలి గత కొద్ది రోజులుగా తనను రెచ్చగొట్టే విధంగా భూతు మాటలు తిడుతూ, తన కుటుంబాన్ని, సదరు మహిళ కుటుంబాన్ని మానసికంగా క్షోభకు గురిచేస్తున్నాడని, అతని బారి నుండి బయట పడడానికి అతనిపై కోపం పెంచుకుని హత్యచేయాలని నిర్ణయించుకున్నట్లు అరెస్టు అయిన నిందితుడు మహేష్ పోలీసులకు వెల్లడించినట్లు ఎసిపి తెలిపారు. శనివారం రాత్రి అంకుషాపూర్ వెళ్లే రహదారిలో మాటువేసి రాత్రి 11.45నిమిషాల ప్రాంతంలో మృతుడి వెనుకాల వెళ్లి ఇనుపరాడ్‌తో గట్టిగా కొట్టానని ఒక్కసారిగా సైకిల్‌పై నుండి కింద పడిపోవడంతో అదే రాడ్‌తో ముఖంపై, తలపై విచక్షణ రహితంగా పలుమార్లు కొట్టడంతో మొగిలి మృతి చెందినట్లు నిర్ధారించుకుని అక్కడి నుండి వెళ్లిపోయి హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్‌ను మడిపల్లి గ్రామ శివారులోని ల్యాదోట తాళ్లలో ఉన్న వ్యవసాయ భూమి పక్కన చెట్లలో పడవేసి ఇంటికి వెళ్లి బట్టలు మార్చుకున్నట్లు నిందితుడు మహేష్ పోలీసులకు వివరించినట్లు వెల్లడించారు. నిందితుడి వద్ద హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్, సంఘటన స్థలంలో దరించిన రక్తపు మరకలు ఉన్న లుంగి, నలుపు రంగులో ఉన్న ఫుల్ హాండ్ టీషర్ట్, హత్యకు ముందు సెల్‌ఫోన్‌లో యూటూబ్‌లో శోధనలు చేసిన మోటరోలా అండ్రాయిడ్ మొబైల్ ఫోన్, హీరోహోండా ఫ్యాషన్ మోటర్ సైకిల్ స్వాదీనం చేసుకున్నట్లు ఎసిపి మాధవి వెల్లడించారు. అనంతరం నిందితుడిని మహేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. హత్య సంఘటనను సకాలంలో చేదించిన సిఐ రామకృష్ణగౌడ్, ఎస్సై రవి, సంజీవ్, పోలీస్ సిబ్బందిని ఎసిపి మాధవి అభినందించారు.

## ప్రభుత్వానికి - ప్రజలకు
# మధ్య వారధి మీడియా

**జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేసిన**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,**
**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రజలకు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో మీడియా కీలకమైన వారధిగా పనిచేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు 202628 సంవత్సరమునకు గాను అక్రిడిటేషన్ నూతన అక్రిడేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్, విలేకరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాస్తవాలను నిష్పాక్షికంగా ప్రజలకు అందిస్తూ సమాజాభివృద్ధికి జర్నలిస్టులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల




సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టుల విధి నిర్వహణలో ఎంతో ఉపయోగపడతాయని, బాధ్యతాయుతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వారధిగా నిలుస్తోందన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు వేగంగా, పారదర్శకంగా చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని అన్నారు. జర్నలిస్టులు వాస్తవాలను ధృవీకరించి బాధ్యతాయుతమైన వార్తలను అందించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరఫున మీడియాకు ఎల్లప్పుడూ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేశారు.

## జాతీయ గణాంక దినోత్సవాన్ని పారంభించిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

భారతదేశంలో ఆధునిక గణాంక శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ ప్రసాంత చంద్ర మహలనోబిస్ జయంతి సందర్భంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్లోని ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ గణాంక దినోత్సవం2026 ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్య ప్రణాళికాధికారి జి. సత్యం గౌడ్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 29న ప్రొఫెసర్ ప్రసాంత చంద్ర మహలనోబిస్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణాంక దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.

# కరీంనగర్ వార్త

## వ్యక్తిగత డేటా లీక్‌పై విద్యార్థుల ధర్నా

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులకు నిరసనగా, సోమవారం యూనివర్సిటీ ప్రాంగణంలో ధర్నా చేసినట్లు విద్యార్థులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు...గత రెండు రోజులుగా విద్యార్థులకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడటమే కాకుండా, వారిని భయాందోళనకు గురిచేస్తూ లీగల్ నోటీసులు పంపుతున్నారని విద్యార్థులు ఆరోపించారు. విద్యార్థుల వ్యక్తిగత వివరాలను యూనివర్సిటీ సిబ్బందే బయటి వ్యక్తులకు చేరవేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థినుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనకు ప్రధాన కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా, బాధితులకు యూనివర్సిటీ యాజమాన్యమే న్యాయ సహాయం అందించాలనీ పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో విద్యార్థులు ప్రవీణ్, మహేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు..

## బంజేరుపల్లి డైరీ అధ్యక్షుడిగా మాధవ్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలంలోని బంజేరుపల్లి (కరీంనగర్ డైరీ)పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆవరణలో సోమవారం రోజున జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను చర్చించిన తర్వాత అధ్యక్షుడిగా 10 వ సారి గుండెకారి మాధవ్, డైరెక్టర్లుగా జాంపురి హరీష్, గంధం రాజయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ డైరీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి రైతు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అప్పాల మల్లయ్య, గంధం అశోక్, గుండెకారి రాజు, గంధం నారాయణ, గంధం బక్కయ్య, గంధం అశోక్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నైజాం సర్కారు మెడలు వంచిన ధీరుడు పాపన్న

**– రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సైదాపూర్, ప్రభాత వార్త:** నైజాం సర్కారు మెడలు వంచిన ధీరుడు, వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలం లోని సర్వాయిపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు పనులు, పలు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు పనులతో పాటు గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పనుల నాణ్యతపై పలు సూచనలు చేసి, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్ కుమార్, గుండారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేముల సాయి కుమార్, మండల కొమురయ్య, కచ్చు రవిందర్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గంపై ఉండాలి

**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**సైదాపూర్, ప్రభాత వార్త:**

శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవత తల్లి ఆశీస్సులు సైదాపూర్ మండలంతో పాటు నియోజకవర్గంపై ఉండాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరుకున్నారు. సోమవారం మండలంలోని గొడిశాల గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మ దేవతకు సారె, చీర, గాజులు అమ్మవారికి సమర్పించుకున్నారు. మండలంతో పాటు, నియోజకవర్గం, రాష్ట్రంపై తల్లి చూపు ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురువాలని, పాడిపంటలు పండాలని, పిల్లాపాపలతోపాటు ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఆనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ.... ఓటర్ల సవరణ ఈ దేశంలో కొత్తగా కాదని 2002లో కూడా జరిగిందని, కానీ ఆనాడు సవరణ జరిగేటప్పుడు ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా తన ఓటు హక్కు అర్హతను కోల్పోవద్దనే ఉద్దేశం కొద్ది ఆనాటి ప్రభుత్వాలు, ఆనాటి ఎలక్షన్ కమిషన్స్ ఓటర్ల సవరణ జరిపిందని తెలిపారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఓటర్ల సవరణ పేరు మీద తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రక్రియ చేపట్టిందని, కాబట్టి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పక్షాన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి పౌరుణ్ణి కోరుతున్నాం, తప్పకుండా అందరూ తమ రెండు ఫోటోల తో మీ ఇంటికి వచ్చే బీఎల్ఓ, బీఎల్ఏలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చి తప్పకుండా మరి ఓటర్ల సవరణ మీ పేరు నమోదు చేసుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు కోటి ఓట్లు తటస్థ స్థితిలో ఉన్నాయని, హుస్నాబాద్ నియోజకవర్గానికి వస్తే 61,000 ఓట్లు తటస్థంగా ఉన్నాయని, బీఎల్ఓలు తిరుగుతా ఉన్నారని, బూత్ వారీగా దయచేసి ప్రతి గ్రామ కాంగ్రెస్ కార్యకర్త, పౌరుడు, ప్రజాస్వామ్యన్ని నమ్మే ప్రతి ఒక్కరు కూడా ఏ ఒక్క ఓటు హక్కు కూడా అర్హత కలిగిన ఆయన ఓటు మిస్ కాకుండా ఉండే విధంగా అందరూ ఓటు హక్కును కాపాడుకునేటువంటి ప్రయత్నంలో భాగంగా ప్రజాస్వామికంగా ఉండాలని కోరారు. అందుకోసమే ప్రతి నియోజకవర్గంలో, ప్రతి బూత్ లో అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు నాలుగు మండలాల్లో ఓటర్ల సవరణను పరిశీలించడం జరిగిందని తెలియజేశారు. తప్పకుండా గ్రామీణ ప్రాంతంలో కొంత ఇబ్బంది లేకపోయినా పట్టణ ప్రాంతాల్లో గాని ఇతరత్రా కొంత ఎక్కడైతే వాళ్లకు వ్యతిరేకంగా ఓట్లు అనుకుంటున్నారో వాటిని తొలగించే ప్రయత్నం జరిగేటువంటి కుట్ర జరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఓటరు తన ఓటు హక్కును సవరణలో ఎగిరిపోకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి, సర్పంచ్ జున్నుతుల రాజేందర్ రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, సారబుడ్ల రాజిరెడ్డి, మేకల రవిందర్, న్యాదండ్ల రాజు కుమార్, కొండ గణేష్, లంకదాసరి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేముల సాయి కుమార్, మిట్టపల్లి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బొత్తలపల్లిలో వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**-- అమ్మవారి సేవలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం బొత్తలపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. గ్రామస్తుల సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా జరిగిన ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి... ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బొత్తలపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ తల్లిని వేడుకున్నానని, ఈ ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

## -- అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి... కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్తులందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం అభినందనీయం అని, గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే ఊరంతా చల్లగా ఉంటుందని, బొత్తలపల్లి గ్రామ ప్రజలపై, నియోజకవర్గ ప్రజలపై ఎల్లమ్మ తల్లి చల్లని చూపు ఉండాలని ప్రార్థించానని అన్నారు. ఈ ఉత్సవాన్ని ఇంత విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీకి, గ్రామ పెద్దలకు నా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో బొత్తలపల్లి గ్రామంలో కోలాహలం నెలకొంది. మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ ప్రతిష్టాపన మహోత్సవం భక్తులలో ఆధ్యాత్మిక భక్తిభావాన్ని నింపింది. వచ్చిన భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జమ్మికుంట తహసిల్దార్ సన్మానించిన మున్సిపల్ చైర్మన్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** జమ్మికుంట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం సుధాకర్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలకాని రాజు,పోలు బిక్షపతి,పోల్నేని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# కట్నం వేధింపులు భరించలేక... భర్త ఇంటి ముందు భార్య నిరసన దీక్ష

**అక్రమ సంబంధం, ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసైన భర్త... న్యాయం చేయాలంటూ గుండేడులో బాధితురాలి ఆవేదన**



**కమలాపూర్: ప్రభాతవార్త.** ఆరేళ్ల కాపురం కన్నీటి గాథగా మారడంతో ఓ వివాహిత తన భర్త ఇంటి ముందే బైఠాయించింది. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన శ్రీజకు, గుండేడు గ్రామానికి చెందిన డెంగు రాజుతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో తన తల్లిదండ్రులు 12 లక్షల రూపాయల నగదు, 16 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చారని శ్రీజ తెలిపింది. అయితే పెళ్లయిన కొన్నాళ్లకే తన జీవితంలో కష్టాలు మొదలయ్యాయని ఆమె వాపోయింది. భర్త రాజు మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, అప్పటి నుంచి తనను శారీరకంగా, మానసికంగా వేధించడం మొదలుపెట్టాడని శ్రీజ ఆరోపించింది. అంతేకాకుండా అదనపు కట్నం తీసుకురావాలని పలుమార్లు ఒత్తిడి చేసి ఇబ్బందులకు గురిచేశాడని చెప్పింది. ఇటీవల కాలంలో రాజు ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసై, అప్పుల పాలయ్యాడని, తన బంగారాన్ని సైతం తాకట్టు పెట్టి డబ్బు తీసుకెళ్లాడని ఆవేదన వ్యక్తం చేసింది. డబ్బు కోసం తనపై దాడికి కూడా దిగాడని శ్రీజ కన్నీటిపర్యంతమైంది. ఈ వేధింపులు భరించలేక తాను పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, భర్త రాజు మాత్రం ఇంటికి రావడం లేదని, పోలీసుల విచారణకు సహకరించడం లేదని ఆమె తెలిపింది. “నాకు న్యాయం జరిగే వరకు నా పోరాటం ఆపను. భర్త ఇంటి ముందే నిరసన కొనసాగిస్తాను“ అని శ్రీజ స్పష్టం చేసింది. తనకు న్యాయం చేసి, తన జీవితానికి భరోసా కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను వేడుకుంది. ఈ ఘటనతో గుండేడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు బాధితురాలికి మద్దతుగా నిలిచారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని, బాధితురాలికి తప్పక న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

# శరత్ కుమార్‌ను సన్మానించిన అన్నపూర్ణ సేవా సమితి



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి)లో జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ల్నెకలపల్లి శరత్ కుమార్ ని అన్న పూర్ణ సేవా సమితి సభ్యులు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాంసాని సురేష్, చింతల సదాశివరెడ్డి, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సౌకర్యం కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు

**సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం**

**రూ.30 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు**



సుల్తానాబాద్, ప్రభాతవార్త: రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సహకార రంగాన్ని బలోపేతం చేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామంలో సోమవారం సహకార వారోత్సవాల సందర్భంగా సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కన్స్యూమర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్, డీజిల్ బంక్)ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నియోజకవర్గంలోని సహకార సంఘాలను బలోపేతం చేస్తూ భారీ సామర్థ్యంతో గోదాముల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రైతులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. నీరుకులతో పాటు కొమండ్లపల్లి, రంగంపల్లి, వేగురుపల్లి గ్రామాల ప్రజలకు ఈ పెట్రోల్ బంక్ ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అలాగే గ్రామానికి మానేరు తాగునీరు, బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డీసీవో శ్రీమాల, సీఈవో బూర్గు సంతోష్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు దక్కాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు దక్కాలని మండల మాజీ అధ్యక్షుడు గోపకొండ సారయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీయన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం మండల బూత్ లెవెల్ ఏజెంట్లు కాంగ్రెస్ నాయకుల అత్యవసర ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్ల సర్వే కోసం ఇంటింటికీ వచ్చినప్పుడు ప్రజలు తమ పేరు, చిరునామా, కుటుంబ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకుని, సరైన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని గెలవలేని కొన్ని శక్తులు ఓటర్ల జాబితాలో గందరగోళం సృష్టించి, ఓట్లను తొలగించడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక పరిణామాలకు తెలంగాణలో తావు లేకుండా చేయాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసేవరకు కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉంటూ, ఓటర్లకు తగిన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగార్ రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ మునీర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లుతో మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బూత్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాగినేడు ప్రభుత్వ స్కూల్ నూతన భవనానికి 18 లక్షల నిధులు.. త్వరలోనే శంకుస్థాపన

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో నూతనంగా మంజూరైన పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం, చిన్నారుల అక్షరాభ్యాస వేడుకలు సోమవారం ఘనంగా సాగింది. నూతన పాఠశాల ప్రారంభం కావడం వల్ల గ్రామంలో విద్యా వాతావరణం నెలకొనడమే కాకుండా ఇద్దరు స్థానిక యువతకు ఉపాధి లభించింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఒకే గదిలో పాఠశాల నడుస్తున్నందున అడ్మిషన్లను పరిమితం చేయాల్సి వచ్చిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ విప్ విజయ రమణారావు చొరవతో 18 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే నూతన భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తామని స్పష్టం చేశారు. నూతన భవన నిర్మాణం పూర్తయిన తర్వాత, వచ్చే విద్యాసంవత్సరం నాటికి పెద్ద సంఖ్యలో విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి, స్కూల్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అప్పనపేట ప్రధానోపాధ్యాయులు, రాగినేడు హైస్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగామ చెరువును
## కాలుష్యం నుంచి కాపాడాలి

**ప్రజావాణిలో కలెక్టర్‌కు కార్పొరేటర్ శ్యామని రమేష్ వినతి**

**ఎస్‌టీపీ పనులు వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి**



**గోదావరిఖని ,ప్రభాతవార్త:**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుంచి విడుదలవుతున్న మురుగునీటితో కలుషితమవుతున్న జనగామ గ్రామ చెరువును పరిరక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జనగామ 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి జీవనాధారమైన చెరువులోకి శుద్ధి చేయని డ్రైనేజీ నీరు చేరుతుండటంతో రైతులు, మత్స్యకారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, శుద్ధి చేసిన నీటినే చెరువులోకి విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జనగామ చెరువుపై ఆధారపడి సుమారు 250 కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని, 350 ఎకరాల వ్యవసాయ భూమికి ఈ చెరువే ప్రధాన నీటి వనరుగా ఉందని వివరించారు. కలుషిత నీటి కారణంగా పంటల దిగుబడి తగ్గడంతో పాటు పశువులు నీరు తాగలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. చెరువులో ఆక్సిజన్ శాతం తగ్గిపోవడంతో చేపలు మృతి చెందుతున్నాయని, దీనివల్ల ముదిరాజ్, బెస్త సామాజిక వర్గాలకు చెందిన మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అభివృద్ధికి దశాబ్దాలుగా సహకరించిన జనగామ గ్రామం ప్రస్తుతం కాలుష్య సమస్యతో ఇబ్బందులు పడుతోందని పేర్కొంటూ, అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో కలవేన రవీందర్, అరెళ్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.




# దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాకు చెందిన షమీమ్ సుల్తాన తనకు ఇంటి స్థలం కరీంనగర్ లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు కరీంనగర్ లోనే మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, దానిని పరిశీలించాలంటూ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు డీఆర్ఓ పంపించారు. అలాగే రామగుండం జై భీమ్ నగర్ కు చెందిన ఎంబీఏ పూర్తి చేసిన గూపాల స్వామి తాను పక్షవాతంతో బాధపడుతున్నానని, ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, వారధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ డి విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోకాపేటలో పెరిక కుల సంఘం భవన నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం అందించిన రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా పెరిక కుల సంఘం నూతన అధ్యక్షుడు తిప్పని పరమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం యాదగిరిగుట్టలోని ఎస్ ఎన్ ఎల్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి పెరిక కుల పెద్దలు, ప్రముఖులు, సంఘ నాయకులు, యువ నాయకులు, మహిళా ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ, పెరిక సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉపాధి, యువత సాధికారత, మహిళల భాగస్వామ్యం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెరిక సమాజాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కమిటీలు సమన్వయంతో పనిచేస్తే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోకాపేటలో నిర్మించనున్న పెరిక కుల భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర పెరిక కుల మహిళా నాయకురాలు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఆమె చేసిన ఈ ఉదార విరాళాన్ని సభలోని నాయకులు, సభ్యులు ఘనంగా అభినందిస్తూ, సమాజ అభివృద్ధి పట్ల ఆమె అంకితభావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ బుదగం శ్రీనివాస్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మద్దె లింగయ్య, అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, సందేల లింగం, జిల్లా ప్రముఖులు దాసరి మల్లేశం, మహిళా విభాగం అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి మంచాల వరలక్ష్మి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంధు శ్రీధర్ బాబు, యువజన విభాగం అధ్యక్షుడు దాసరి జయప్రకాశ్, పెరిక కుల సేవ సమితి ట్రస్ట్ అధ్యక్షుడు అరె శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, గ్రామ శాఖల ప్రతినిధులు, కుల బంధువులు పాల్గొన్నారు.



# కెటిఆర్‌కు అహంకారం కళ్లెకెక్కి

**స్పీకర్ కు ఉన్న గౌరవాన్ని**

**కించపరిచేలా మాట్లాడిన**

**కె టి ఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**దళితుడు ఒక స్పీకర్ చైర్ లో**

**కూర్చోవడం ఇష్టం లేదా**

**సమాధానం చెప్పాలి**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:

అసెంబ్లీ స్పీకర్ కు అత్యున్నత అధికారాలు ఉంటాయి...స్పీకర్ ను గానీ..స్పీకర్ చైర్ ను గానీ ప్రశ్నించ లేరు, అవమానించ లేరు..అటువంటి ఆస్కారం భారత రాజ్యాంగం లో ముఖ్యంగా చట్టసభ సభ్యులు ఎవరుకూడా స్పీకర్ నిర్ణయాన్ని, స్పీకర్ చేస్తున్న కార్యక్రమాలను ఎవరు కూడా ప్రశ్నించ రని, కానీ దురదృష్టమేంటంటే శాసనసభకు 4సార్లు ఎన్నికైనటువంటి, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండి కె టి ఆర్ నిన్న గౌరవ శాసనసభాపతిని తన నోటికి ఇష్టం వచ్చినట్లు నోటికి ఏదోస్తే అది వచ్చినట్లు కె టి ఆర్ కు నిజంగా అహంకారం కళ్లెక్కి ఏ ఒక్కరు కూడా ఆయనకు కనపడకుండా పోతున్నారని, ఆయన ఒక బాధ్యతాయుత మైన ఒక రాజ్యాంగ పదవిలో ఉన్నటువంటి స్పీకర్ ను కూడా ఇష్టం ఉన్న పదజాలం తో దూషిస్తూ ఆ స్పీకర్ వ్యవస్థకు ఉన్నటువంటి గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడిన కె టి ఆర్ బహిరంగంగా భేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నిజంగా స్పీకర్ అంటే ఇష్టం లేదా? లేదంటే స్పీకర్ దళితుడు కాబట్టే మీరు ఆయనను కించపర్చుతున్నారా కె టి ఆర్ స్పష్టం చేయాలన్నారు. ఎందుకంటే 10 ఏళ్ల ముఖ్యమంత్రి గా ఉన్న కె సి ఆర్ మొన్నటి ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఇది మేము కాదు తెలంగాణ ప్రజలు అందరూ అనుకుంటున్నారు. ఒక స్పీకర్ చైర్ లో దళితుడు కూర్చున్నాడు కాబట్టే కె సి ఆర్ శాసనసభకు రావడానికి ఇష్టపడటం లేదు అని చెప్పి తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సత్యం పేర్కొన్నారు. గతంలో అనేకసార్లు స్పీకర్ ను అవమానిస్తూ ఆ పార్టీ కి చెందిన అనేక మంది శాసనసభ్యులు ఏ విధంగా ప్రవర్తించారో



మనమందరం చూడమన్నారు. నిజంగా ఒక దళితుడు స్పీకర్ చైర్ లో కూర్చోవడం నచ్చటం లేదా? ఎందుకు అసలు మీరు సమాధానం చెప్పాలని అన్నారు. నిన్నటికి నిన్న స్పీకర్ ను దృతరాష్ట్రుడు తో పోల్చి బి ఆర్ ఎస్ పాలన పై అన్ని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు ప్రసాద్ కుమార్ అని చెప్పి ఒక దృతరాష్ట్రుడు తో పోల్చి ఆయనను అవమానించారన్నారు. నిజంగా ఎవరు దృతరాష్ట్రుడు గత పది సంవత్సరాలు గా మీరు అధికారంలో ఉండి 60 మందికి పైగా ఇతర పార్టీలకు చెందిన శాసన సభ్యులు కావచ్చు, శాసన మండలి సభ్యులు కావచ్చు, పార్లమెంట్ సభ్యులు కావచ్చు, పార్టీలకు పార్టీలని శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకున్నటువంటి నీచ చరిత్ర మీది. మీరా ఈ రోజు స్పీకర్ గురించి మాట్లాడేదా మీరు. ఆ రోజు మీరు డమ్మీలుగా మారిపోయి ఆ రోజు ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తి ఆ రోజు అంత మంది ఫిరాయింపులు చేసినా మా పార్టీ కి చెందినటువంటి వారు ఇతర పార్టీలకు చెందిన వారు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ రోజు ఉన్న స్పీకర్ లు ఏ విధంగా డస్ట్ బిన్ లో పరేశారో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. మీరు అన్ని ఘోరాలు నేరాలు చేశారు కాబట్టే మీకు ఇవ్వాళ్ళ ఈ గతి పట్టిందన్నారు. ఇప్పటికైనా మీ బుద్ధి మార్చుకోకపోతే ఇంకా అధ్వాన్న స్థితికి దిగజారుడు ఖాయం అన్నారు.



చొప్పదండి వార్త

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త.



గుమ్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి ఉదారం శ్రీనివాస్ శ్రీనివాస్ కుమార్తె ప్రమాదవసత్తు మరణించడం జరిగినది. సోమవారం 8 వర్ధంతి సందర్భంగా ఉదరం మాన్విత జ్ఞాపకార్థం గుమ్లాపూర్ ప్రభుత్వ ఎం పి పి ఎస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు గాజుల వీరేశం మాట్లాడుతూ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు ఎల్లప్పుడు ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. గ్రామం లోని పిల్లలను స్కూల్లో చేర్పించి ప్రతి సంవత్సరం మన ప్రాథమిక పాఠశాలను కాపాడుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్, మనుమయ సంఘం అధ్యక్షులు ఉదరం కనుక చారి,పూర్వ విద్యార్థులు వెల్మ బాపురెడ్డి, కొలపురి నాంపెల్లి, మెండే కొమురయ్య జోగినపెల్లి శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు సాధశివ్, శ్రీలత పాల్గొన్నారు.

## యూరియా పక్కదోవ పట్టొద్దనే ప్రత్యేక యాప్

**ఎమ్మెల్యే సత్యం చేస్తున్న అభివృద్ధి ఓర్వలేకనే విమర్శలు**

**మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్**

మల్యాల /ప్రభాతవార్త



కరీంనగర్ డిసిసి అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తో ఎమ్మెల్యే పై పెరిగిన ఆదరణ చూసి ఓర్వలేకనే బి ఆర్ ఎస్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ చేసేదేమీ లేక గంగాధరలో యూరియా యాప్ పై రాద్ధాంతం చేస్తున్నారని సోమవారం మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు, రైతులకు అందాల్సిన యూరియా పక్క తోవ పట్టకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం పక్కాగా యూరియా యాప్ ను అమలు చేస్తోందని, ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చేపట్టిన కార్యక్రమాన్ని కూడా మాజీ ఎమ్మెల్యే కు రుచించడం లేదన్నారు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే సత్యం కు పెరిగిన ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు,

## మల్యాల సిఐ మాదాసు రాజ్ కుమార్‌ను సన్మానించిన సర్పంచ్‌లు

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మాదాసు రాజ్ కుమార్ నుసోమవారం మల్యాల మండలంలోని బిజెపికి చెందిన రామన్నపేట, గొల్లపల్లి , మద్దుట్ల సర్పంచ్ లు వకులాభరణం మోర్య, గడ్డం నడిపి మల్లేశం, సంకుర్తి తిరుపతి లు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా సిఐ రాజ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు,




## రాజ్యాంగ విలువల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మల్యాల /ప్రభాతవార్త



సమాజంలో కులాల మతాలకు మధ్య గొడవలు సృష్టించే వ్యక్తులపై, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ఇటీవల కరీంనగర్ లో దళితులపై జరిగిన వివక్షత పై బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని మల్యాల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గంగాస్వామి డిమాండ్ చేశారు, గంగాధర్ తిరుపతి రవి స్వామి హరినాథ్ వినీల్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు,

## పచ్చదనం పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**ఎంపీడీవో రాజేశ్వరి**

రామడుగు, ప్రభాతవార్త :



మొక్కలు నాటి పచ్చదనం పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో రాజేశ్వరి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని షానగర్ గ్రామంలో ప్రధాన రహదారి వెంట నిర్వహించిన వన మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ గునుకొండ శైలజ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రోడ్ల వెంట ప్రభుత్వప్రైవేటు ఖాళీ స్థలాలను గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షి ంచే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. మన నిత్య జీవితంలో ఉపయోగపడే మొక్కలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మామిడి ఉసిరి అల్లనేరేడు మునగ వంటి పండ్ల చెట్లు ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటాలని సూచించారు. రైతుల భాగస్వామ్యంచేస్తూ రోడ్డు పక్కల నాటే మొక్కల సంరక్షణ బాధ్యతను సంబంధిత రైతులకు అప్పగించాలని వాటి ఫలాలను కూడా రైతులే పొందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షానగర్ గ్రామ సర్పంచ్ గునుకొండ శైలజ మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్ పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్ వార్డు సభ్యులు పర్లపెల్లి పుష్ప శంకర్, సైండ్ల స్వప్న తిరుపతి, పర్లపెల్లి నరేష్, కొత్త రమ్యకృష్ణ అనిల్, పర్లపెల్లి సురేష్, ఎడ్ల మోహన్, మినుకుల తిరుపతి, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామ ఆలయం కు భారీగా విరాళాలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో అత్యంత భారీ అంచనాలతో నిర్మించ తలపెట్టిన శ్రీ కోదండరామ ఆలయం నిర్మాణానికై చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమంకు భారీ స్పందన వస్తోందని కమిటీ చైర్మన్ ఎ ల్లాల జనార్దన రెడ్డి అన్నారు,మల్యాలకు చెందిన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్ రూ 1 లక్ష ,గడ్డం రాజిరెడ్డి రూ, 1 లక్ష పలువురు భక్తులు మొత్తం రూ,3 లక్షల విరాళాలు అందజేసినట్లు తెలిపారు, కాగా,ఆలయ నిర్మాణం కై ప్రాథమిక స్థాయిలో నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పూర్తి స్థాయిలో ఆలయ నిర్మాణం కావడానికి భక్తుల సహకారం అవసరమని, ఇందులో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు, శ్రీరామ మందిర నిర్మాణంలో దాతలువిరాళాలను అందించి సహకరించాలని ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఎల్లాల జనార్దన్ రెడ్డి తోపాటు సభ్యులు కోరారు,

## గ్రామ అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ముందుకు

చొప్పదండి,ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధి.. సంక్షేమం ధ్యేయంగా పంచాయతీ పాలక వర్గం ముందుకు సాగుతుందని రెవెల్లి గ్రామ సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గ్రామంలో ఈ జి ఎస్ నిధులు 10 లక్షలు సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని తమ పాలనా కాలంలో ప్రభుత్వం నుండి నిధులను తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు సభ్యులు లావణ్య, పల్లపు కుమార్, కొత్తూరి ప్రవీణ్, ఇరుగురాల చంద్రయ్య, లక్మణ్, కరుణాకర్, కార్యదర్శి గంగ జమున, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తూరి అజయ్, నల్లాల అఖిల్ తో పాటు, గ్రామ ప్రజలు, పలువురు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి..

### బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కోనరావుపేట



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కోనరావుపేట మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారుప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు.. ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు..వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 50 వేల ఓట్లు అనమలిష్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.. ఎన్నికల్లో తిరిగినట్లుగా మల్లి బిఎల్ఏ ఇంటి ఇంటికి తిరిగి ఓట్ల సవరణలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలనిసూచించారు.గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు, విదేశాల్లో చదువుకుంటున్న వారి వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్ఏలకు అందించాలని చెప్పారు. అవసరమైతే కుటుంబ సభ్యులు అఫిడవిట్ రూపంలో సంబంధిత అధికారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు.అనేక గ్రామాల్లో ఇప్పటికే 80 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు.బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుందిఈ సందర్భంగా బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మొన్నటి తమిళనాడు ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ స్వంత నియోజకవర్గంలో సుమారు 30 వేల ఓట్లు తొలగించడం వలన వారు ఓడిపోవడంజరిగిందన్నారు...ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మనక సత్యం మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య సర్పంచ్ మస్కూరి కాశీరాం లక్ష్మారెడ్డి, బోయిని దేవరాజు మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,పీరోజు పాషా, గొట్టె రుక్మిణి, చందనగిరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త



## అధైర్య పడద్దు..బాధిత కుటుంబానికి చెల్మడ భరోసా

చందుర్తి / ప్రభాత వార్త



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు మెరుపుల రవి గౌడ్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా బాధిత కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.రవి మృతి కలచివేసిందని కుటుంబ సభ్యులకు అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసానిచ్చారు.బాదిత కుటుంబానికి నగతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభారాణిసుధాకర్, ప్యాక్స్ చైర్మన్లు జలగం కిషన్ రావు,తిప్పని శ్రీనివాస్,ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ నాయకులు ఈర్లపల్లి రాజు,దమ్మ ఆనంద్,బత్తుల కమలాకర్, కుసుంబ జనార్ధన్,మాదాసు ప్రసాద్,కొండ లక్ష్మణ్,పోతరాజు నగేష్ ముద్రకోల వెంకన్న,ఎండి.సమీర్,గసికంటి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మ తల్లి జాతర

### వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని అచ్చయ్యకుంట ప్రాంతంలో వెలసిన గంగమ్మ జాతర గంగపుత్రుల సంఘాల ఆద్వర్యంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భముగా మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరారు. డప్పుచప్పులు, బైండ్లోళ్ల పాటలు, యువకుల నృత్యాలతో గ్రామమంత సందడిగా మారింది. బోనాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని గంగమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి వారి మొక్కులు నెరవేర్చుకున్నారు. సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు సంవృద్ధిగా పండాలని ప్రతి యేటా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితిగా వస్తుంది. జాతర మహోత్సవంలో గంగమ్మ తల్లి బోనాల వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహరావు లు పాల్గొని నెత్తిన బోనం ఎత్తుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదం తీసుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బిఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, ఉప్పులుటి గణేష్, చెప్పాల గణేష్, ప్రజాప్రతినిధులు, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కుటుంబ విలువలను అలవర్చుకొని ఆదర్శంగా నిలవాలి

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి

### శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పిల్లల మానసిక, ఆర్థిక ఎదుగుదలలో తండ్రి చూపే మార్గం ఎంతో కీలకమని, కన్నవారిని గౌరవించడం ప్రతి బిడ్డ ప్రాథమిక బాధ్యత అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. సప్తగిరి కాలనీలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో హరితోద్యమం, ఫాదర్స్ డే వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సృజనాత్మకతను పెంపొందించుకోవాలని, ఇటువంటి పాఠశాల స్థాయి పోటీలు వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా హరితోద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఆకుపచ్చని సమాజ స్థాపన కోసం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విభిన్న పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తడగొండ నరసయ్య, బియ్యాల మహేందర్, శ్రీ చైతన్య స్కూల్ ప్రతినిధులు ఏజీఎం అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ శివకీర్తి, అనిల్ కుమార్, స్వప్న, పూజ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం

### సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్

చందుర్తి / ప్రభాతవార్త



రైతుల అభివృద్దే సహకార సంఘాల ధ్యేయమని చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. సోమవారం చందుర్తి సహకార సంఘం కార్యాలయంలో 73వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సహకార సంఘం జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల అభివృద్దే సహకార సంఘాల లక్ష్యమని,సహకార వ్యవస్థ బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు. సంఘం ద్వారా రైతులకు అర్హతను బట్టి రుణాలు, ఎరువులు, విత్తనాలు,ధాన్యం కొనుగోలు సేవలు పారదర్శకంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ శ్రీ వర్ధన్,వైస్ చైర్మన్ పుల్కం మోహన్,డైరెక్టర్లు రవి,లచ్చయ్య,భారతి,రమేష్, సిబ్బంది హరీష్, చిరంజీవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ వద్దు... ప్రభుత్వ బడి ముద్దు

### ప్రైవేట్ స్కూల్ వాహనాలను అడ్డుకున్న గిరిజన తండా ప్రజలు

చందుర్తి / ప్రభాతవార్త



ప్రైవేట్ స్కూల్ వద్దు..ప్రభుత్వ పాఠశాల ముద్దు అని దేవుని తండా గిరిజన ప్రజలు అన్నారు,సోమవారం తండాలోకి వస్తున్న ప్రైవేట్ స్కూల్ వాహనాలను పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ వ్యామోహంతో తండాలోని ప్రభుత్వ స్కూల్లో విద్యార్థుల సంఖ్య తగ్గి, మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సకల సౌకర్యాలతో విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.మన ఊరి బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణ

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద నాలుగవ గిరిప్రదక్షిణ అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందాలని స్వయంభుగా వెలసిన శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారమై నిలుస్తున్నాడనిప్రజల నమ్మకం కావున భారీ సంఖ్యలో భక్తులు గిరిప్రదక్షిణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జే కే యాదవ్,సర్పంచులు దండే వెంకటేశ్వర్లు,నాంపల్లి సంపత్ కుమార్,కుంటూరి అంజమ్మ,లక్ష్మణ్, సింగిల్ విండో డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్ గౌడ్,గడ్డమీద శ్రీనివాస్,సిపెల్లి గోపాలకృష్ణ,గుండు చంద్రమోళి,పసునూటి శ్రీనివాస్,జక్కని ప్రసాద్,పులిహోర దాత గుండు మహేష్ గౌడ్,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు,కృష్ణమాచార్యులు,కంకణాల శ్రీనివాస్,పల్నాటి రమణ, భజన మండలి సభ్యులు బుర్ర నర్సయ్య గౌడ్,అల్లాడి వెంకట్,నర్సయ్య, సంకేంలక్ష్మీ రాజ్యం,నరసయ్య,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు కావాలి

### మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో నమోదు కావాలని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా ఆయ11వ వార్డులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని బూత్ లెవల్ అధికారులకు సూచించారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్న ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి, సర్వే నిర్వహించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా, అలాగే వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక మండలి సభ్యులు కుర్ర లింగయ్య, యేల్లంకి వంశీధర్ , కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య పాల్గొన్నారు.



# మంథని వార్త

# భూ రీ సర్వేకు ప్రజలు సహకరించాలి

### మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిభూభారతిని పకడ్బందీగా అమలు చేసేందుకు భూమి హద్దులు ఏర్పాటు చేసుటకు రీసర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని మంథని ఆర్డిఓ కాసబోయిన సురేష్ అన్నారు. సోమవారం రామగిరి మండలం పన్నూరు గ్రామంలో తాసిల్దార్ పర్నాంది సుమన్ ఆధ్వర్యంలో భూమి రీ సర్వే గ్రామ సభ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా మంథని ఆర్డిఓ సురేష్ హాజరై మాట్లాడారు. రామగిరి మండలంలో పన్నూరు గ్రామం భూమి రీ సర్వే కోసం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని భూభారతి లో భాగంగా గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని గ్రామ హద్దులు, ఏర్పాటు చేయడం జరుగుతుందని , ఇందులో గ్రామ సరిహద్దులు,కుంటలు, చెరువులు ప్రభుత్వ భూములు, పట్టా భూములు హద్దులు ఏర్పాటు చేయడం కోసం సర్వే నిర్వహించడం జరుగుతుందని కావున సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె, మహేష్, సర్వేయర్ రాధిక, పంచాయతి కార్యదర్శి భుఖ్య ప్రేమలత, జిపిఓ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్, కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు మహమ్మద్ నూర్జహాన్, కారోబార్ పెరుమాండ్ల అభి, చిందం శంకర్, మోత్కూర్ సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు

రామగిరి ప్రభాతవార్త



రామగుండం ఆర్ జి 3 ఏపీఏ జీఎం కార్యాలయం ముందు సింగరేణి అధికారులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు.కోల్ ఇండియాలో అమలు చేసిన విధంగా సింగరేణి అధికారులకు పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని, పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలని, కోల్ ఇండియా అధికారులతో సమానంగా అన్ని అలవెన్సులు, ఇతర ప్రయోజనాలు కల్పించాలని,సింగరేణికి రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలకు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు మద్దతుగా సంఘీభావం తెలిపారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

మంథని రూరల్ ప్రభాతవార్త :



గ్రామాల్లోని రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆర్డీవో సురేష్ తెలిపారు. సోమవారం మండలంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ భూభారతి, భూ సర్వే, రీ సర్వే అవగాహన సదస్సు నిర్వహించి గ్రామ రైతులకు భూ సమస్యల పరిష్కరానికి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎంఆర్వో ఆరిఫుద్దీన్ , సర్వేయర్ రాజశేఖర చారి, జిపిఓ సతీష్, పంచాయతీ కార్యదర్శి పి.రవి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని లో రైతు సహకార విశ్రాంతి భవనం నిర్మించాలి

మంథని ప్రభాతవార్త :



మంథని మున్సిపల్ పరిధిలో ఖాళీగా ఉన్న సహకార సంఘానికి సంబంధించిన స్థలాన్ని రైతుల సౌకర్యార్థం విశ్రాంతి భవనం నిర్మాణం చేయాలని మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన బెల్లంకొండ రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ భూమి విషయమై ఎవరు కబ్జా చేయకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కేడీసీసీ బ్యాంక్ కరీంనగర్, పెద్దపల్లి, మంథని బ్రాంచీల వారికి ఆయన వినతి పత్రం సమర్పించారు. ఖాళీగా ఉన్న ప్రదేశాన్ని ఏ వర్గానికి కేటాయించకుండా రైతుల కోసం వినియోగించాలని ఆయన కోరారు. గతంలో ఖాళీగా ఉన్న ప్రదేశానికి బ్యాంకులో చేనేత సహకారం సంఘం వారు కొంత మొత్తం రుణం తీసుకున్నారు. ఆ బాకీకి సంబంధించిన సభ్యులు రుణాన్ని విస్మరించడం వల్ల సహకార సంఘం బ్యాంక్ వారు స్వాదినం చేసుకొని గత 20 సంవత్సరాలుగా బ్యాంకు కార్యాలపాలు నిర్వహించారు. అక్కడి నుండి బ్యాంకు వేరే ప్రదేశానికి మార్చినందున ప్రస్తుతం ఖాళీ ప్రదేశాన్ని రైతుల సౌకర్యార్థం సహకార విశ్రాంతి భవనం నిర్మాణం, విత్తనాల నిల్వ కేంద్రంగా మార్చగలరని ఆయన వినతి పత్రంలో కోరారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామాగ్రిని సోమవారం సింగరేణి కాంట్రాక్టర్ చిలువేరు వెంకటేశం అందజేశారు. దాదాపు పాఠశాలలో 40 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్లేట్స్, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిలువేరు వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం ఈశ్వరి మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, చిలువేరు వెంకటేశం అందించిన విద్యా సామగ్రి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సతీష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కోల్ ఇండియా అధికారులతో సమానంగా పీఆర్పీ బకాయిలు, వేతన సవరణ, ఇతర సంక్షేమ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో ఆర్జీ1 ఏరియా అధికారులు సోమవారం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. జూలై 13 వరకు కొనసాగనున్న ఈ దీక్షల్లో ఆర్జీ1 పరిధిలోని అన్ని గనులు, విభాగాలకు చెందిన అధికారులు వంతులవారీగా పాల్గొననున్నారు. రామగుండంలోని ఆర్జీ1 జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో తొలి విడతగా సీఎంఓఏఐ ఆర్జీ1 ఏరియా ప్రధాన కార్యదర్శి కోల మల్లేశం, ఇన్‌చార్జి అధ్యక్షుడు డా. విష్ణుమూర్తి, ఓసీపీ5 డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్, జీడీకే2 ఇన్‌చార్జి డిప్యూటీ మేనేజర్ సల్మాన్ ఖాన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో అన్ని యూనిట్లకు చెందిన ఎగ్జిక్యూటివ్‌లు దీక్షల్లో పాల్గొంటారని సంఘం ప్రతినిధులు తెలిపారు.

# అదనపు ఉపాధ్యాయులను నియమించాలని డీఈఓ కు వినతి

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంకల్వచర్ల గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో అదనపు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సోమవారం పెద్దపెల్లి జిల్లా డిఇఓకు వినతిపత్రం అంద జేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో110 మంది విద్యార్థులు చదువుతున్నారని ఇంకా విద్యార్థులు రావడానికి సిద్ధంగా ఉన్నారని,అదనపు ఉపాధ్యాయులనువెంటనే నియమించి మరియు తరగతి గది నిర్మించాలని కోరుతూ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మరియు హెచ్ ఎం ఆకుల శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను త్వరితగతిన కేటాయించాలని అధికారులను కోరారు. గ్రామంలోని విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట వార్డు సభ్యులు రోడ్డ విజయ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

### సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

**రామగిరి ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.



# అంగన్వాడి టీచర్ పైన చర్యలు తీసుకోండి

### ఆర్డీవోకు వార్డు సభ్యురాలు వినతి

**మంథని రూరల్ ప్రభాతవార్త :** మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని పందులపల్లి గ్రామంలోని అంగన్వాడి టీచర్ పైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని గ్రామపంచాయతీ వార్డ్ సభ్యురాలు వంగల కీర్తన సుధాకర్ సోమవారం ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ తమ గ్రామానికి సంబంధించిన వ్యక్తి కాదని తప్పుడు సర్టిఫికెట్లతో ఇక్కడ కి బదిలీపై వచ్చిందని ఆమె తెలిపారు. అధికారులు ఆమె సర్టిఫికెట్ల పైన విచారణ చేసి సస్పెండ్ చేసి ఆ స్థానంలో గ్రామానికి చెందిన వ్యక్తికి అంగన్వాడి టీచర్ పోస్టును కేటాయించాలని ఆమె కోరారు.

# అంగన్‌వాడీ భవనం ప్రారంభించిన మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని గంగాదేవిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించడంతో పాటు చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, నూతన అంగన్‌వాడీ భవనం ద్వారా గ్రామంలోని లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు నూతన యూనిఫాంలను పంపిణీ చేసి వారితో ముచ్చటించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ భాస్కర్, సీడీపీఓ వీరలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్వైజర్లు జ్యోతి, జానకి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, మాజీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, గంగాదేవిపల్లె సర్పంచ్ కోలకాని జలంధర్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్ అనుమాండ్ల స్వప్న, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## అర్థిక సాయం చేసిన గల్ఫ్ సేవా సమితి

బుగ్గారం ప్రభాతవార్త



గల్ఫ్ సేవా సమితి బుగ్గారం ఆధ్వర్యంలో ఇటీవల గుండెపోటుతో గల్ఫ్‌లో కన్నుమూసిన గల్ఫ్ కార్మికుడు పులి మహేష్ కుటుంబానికి సహాయంగా గల్ఫ్ కార్మికులందరం కలిసి ..72,100 డెబ్బై రెండు వేల వంద రూపాయలు సేకరించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. అమరుడైన మహేష్ లోటు ఎప్పటికీ తీరనిది, వారి బాధను తీర్చలేకపోయినా, కష్టకాలంలో వారు ఒంటరిగా లేరనే భరోసాను అందిస్తుందని అన్నారు. ఈ సేవాకార్యంలో భాగస్వాములై తమ వంతు సహాయాన్ని అందించిన ప్రతి ఒక్క గల్ఫ్ సేవా సమితి బుగ్గారం సభ్యులు మహేష్ ఆత్మకుశాంతి కలగాలని అన్నారు.

# ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల సౌందర్య సురేష్, ఉపసర్పంచ్ చెవుల తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన వంటి సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి



ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ గ్రామ యువజన అధ్యక్షుడు బొడ్ల గంగాధర్ విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ (పిడి)గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్థానిక సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సక్రమంగా వినియోగించి ప్రతి రోజు పాఠాలు చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశ అంజలి గంగాధర్, ఉప



సర్పంచ్ మస్కమ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యకుడిగా పైడి మారుతి

ధర్మపురి ప్రభాతవార్త



ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పైడి మారుతి నియామకం అయ్యారు. ధర్మపురి పట్టణంలో లయన్స్ క్లబ్ పదవ ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఇన్స్టాలేషన్ అధికారి నడిపల్లి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. సమావేశం అనంతరం పైడి మారుతిని నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్ సిందే, కోశాధికారిగా అప్పాల రాజలింగంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు భూమేష్, తాటిపాముల వినోద్ కుమార్, జక్కు రవీందర్, డా. ఇందారపు రామకృష్ణ మామిడాల రవీందర్, సర్జారావు, వినోద్ రావ్, రంగ శంకరయ్య, గునిశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ గీతాశ్రమంలో

# గాయత్రీ యజ్ఞం

ధర్మపురి, ప్రభాతవార్త.



వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ, ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి మండలం, తీగల ధర్మారంలో గల శ్రీకృష్ణ గీతాశ్రమంలో సోమవారం వైభవంగా గాయత్రి యజ్ఞాన్ని నిర్వహించారు. అలాగే వరుణ యజ్ఞాన్ని నిర్వహించి, వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని కోరుతూ పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఇట్టి పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గీతాశ్రమ అధ్యక్షులు వేముల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, గీతాశ్రమ భక్తులు పాల్గొన్నారు.

# పాక్స్ సెక్రటరీ రాంసుధాకర్ రావు పదవీ విరమణ

### ఘనంగా సన్మానించిన నాయకులు, పాలకవర్గం, రైతులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) కార్యదర్శి బి. రాంసుధాకర్ రావు పదవీ విరమణ సందర్భంగా సోమవారం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సహకార సంఘంలో 16 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిష్కళంకంగా సేవలందించిన ఆయనను పాక్స్ పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాక్స్ అధ్యక్షులు డాక్టర్ సుంకిసాని రాజాసుమన్ రావు మాట్లాడుతూ, రాంసుధాకర్ రావు తన సేవాకాలమంతా రైతుల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సహకార సంఘం అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందని, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, నాయకులు మాట్లాడుతూ రైతులకు పంట రుణాలు, ప్రభుత్వ రాయితీలు, ఇతర సహకార సేవలు సకాలంలో అందేలా రాంసుధాకర్ రావు విశేషంగా కృషి చేశారని ప్రశంసించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అధికారిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోసుకుల జలంధర్, పాక్స్ ఉపాధ్యక్షుడు నవ్వ తిరుపతి, డైరెక్టర్లు కచ్చు కొమురయ్య, ముస్కు నారాయణరెడ్డి, వంగరి దశరథం, కనపర్తి దామోదర్ రావు, చిట్ల శంకరయ్య, కోలకాని జలంధర్, బుర్ర సుజాత, మలోతు స్వామినాయక్, భీమ సంతోష్, ఏనుగంటి పోచారాజు, మద్దెల మధునమ్మ, సహకార సంఘం సిబ్బంది, వావిలాల పవన్, వివిధ గ్రామాల రైతులు, గ్రామ ప్రముఖులు పాల్గొని రాంసుధాకర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి వినతి

**-- వొడితల ప్రణవ్ బాబు హామీ**



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజూరాబాద్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే, బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ 29వ వార్డు కౌన్సిలర్ బొరగాల మొగిలి నాయకత్వంలో పలువురు నాయకులు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందుకున్న వొడితల ప్రణవ్ బాబు సానుకూలంగా స్పందించారు. భవన నిర్మాణ విషయం ఇప్పటికే తన దృష్టిలో ఉందని, ఎవరూ అధైర్యపడవలసిన అవసరం లేదని నాయకులకు భరోసా ఇచ్చారు. అవసరమైన నిధులను తీసుకొచ్చి భవనాన్ని పూర్తి చేసే పూచీ, బాధ్యత తనదేనని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. భవన నిర్మాణానికి సానుకూలంగా స్పందించి, పూర్తి హామీ ఇచ్చిన ప్రణవ్ బాబుకు ఈ సందర్భంగా కౌన్సిలర్, కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో 29వ వార్డు కౌన్సిలర్ బొరగాల మొగిలితో పాటు రిటైర్డ్ హెడ్ మాస్టర్ వేల్పుల రత్నం, మట్టెడ ప్రకాష్, బాబు జగ్జీవన్ రావ్ జయంతి కమిటీ అధ్యక్షులు వేల్పుల ప్రభాకర్, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ జిల్లా కమిటీ సభ్యులు నేరెళ్ల మహేందర్ గౌడ్, రావుల వెంకట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాజీపేట శ్రీనివాస్, బండారి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్సింహుల పల్లిలో పౌరహక్కుల దినోత్సవం.

**వీణవంక, ప్రభాత వార్త:**



నేడు వీణ వంక మండలం లోని నర్సింహుల పల్లి గ్రామములోని దళిత వాడ పౌరహక్కుల దినోత్సవం నిర్వహించ బడుతుంద నీ మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమం లో దళితుల అడిగే సమస్యల కు సమాధానం ఇవ్వాలని వివరించారు.

## బొమ్మలగుడి శివాలయంలో అభిషేకం నిర్వహించిన.. మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట హుజూరాబాద్, ప్రభాతవార్త:** అన్నపూర్ణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో వర్షాకాలం దృశ్య సరైన సమయంలో సరైన వర్షాలు కురవడం లేదని నిర్వహించిన ఆ పరమశివుడి అభిషేక కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని సోమవారం శివునికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో సరైన సమయానికి అవసరమైన వర్షాలు కురవడం లేదని బొమ్మల గుడి శివాలయంలో అన్నపూర్ణ సేవాసమితి వారు ఏ కష్టం వచ్చినా ముందుగా చెప్పుకునే ఆ పరమశివుడికే అని తెలుపుతూ, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సన్నిధిలో శివ పరాయణం, భక్తులు భజనలతో ఆ పరమశివుడి అభిషేకం చేయడం జరిగిందన్నారు. ఆ పరమశివుడి దయతో జమ్మికుంట పట్టణ పరిధిలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రజలు, యావత్ తెలంగాణ ప్రజలు అందరూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు, లెంకలపల్లి శరత్, యాంసాని సురేష్, రవీందర్ రెడ్డి, రఘు, చంద్రమోళి శ్రీనివాస్, రాజన్న, శివశంకర్, అన్నపూర్ణ సేవాసమితి నిర్వాహకులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు

**-- జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి**



**సైదాపూర్, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య తోపాటు మెరుగైన మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గర్రెపల్లి గ్రామంలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభంను సర్పంచ్ మాచమల్ల శ్రీకాంత్ తో కలిసి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల నమోదు లేక మూతపడిన గర్రెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో తిరిగి పునఃప్రారంభం కావడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి వెన్నెముక వంటివని, వాటి అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల నమోదు లేక మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామ సర్పంచ్, పాలకమండలి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపడం అభినంద నీయమన్నారు. గ్రామస్థుల సహకారంతో సుమారు 20 మంది విద్యార్థులు పాఠశాలలో నమోదు కావడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు సాంకేతిక ఆధారిత బోధన అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో మరింత విశ్వాసం పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో గ్రామ సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచును, పాలకమండలి సభ్యులను మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి మిల్కూరి శ్రీనివాస్, మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జై గోపాల్ సింగ్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ మాచమల్ల శ్రీకాంత్, ఉప సర్పంచ్ కౌడగాని వీరేశం, గ్రామ కార్యదర్శి రాజీవ్, వార్డు సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సీఆర్పీలు బీస రమేష్, చక్రపాణి, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, విద్యాభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**సైదాపూర్, ప్రభాత వార్త:** అర్హులైన ప్రతి ఒక్క ఓటరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బీఎల్వోలకు తగిన సమాచారం అందజేయాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సోమవారం మండలంలోని ఎలబోతారం గ్రామంలో సర్ ఓటరు నమోదు సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి, బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లతో మాట్లాడి ఫారాల పంపిణీ, నమోదు పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 2002, 2025 ఓటరు జాబితాలను ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు చేరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తర్వాత గ్రామస్తులతో నేరుగా మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. స్వచ్ఛమైన, సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గ్రామంలో గల బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, హుజూరాబాద్ ఏసిపి మాధవి, తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి, నాయకులు గుండారపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ న్యాదండ్ల రాజు కుమార్, గొడిశాల సర్పంచ్ జున్నుతుల రాజేందర్ రెడ్డి, ఎలబోతారం సర్పంచ్ నమిండ్ల రవిందర్, కొత్త తిరుపతి రెడ్డి, సారబుడ్ల రాజిరెడ్డి, గుండారపు శ్రీనివాస్, మేకల రవిందర్, కొండ గణేష్, లంకదాసరి మల్లయ్య, చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వేముల సాయికుమార్, మిట్టపల్లి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయం

**-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**ఇండ్ల వద్దకే వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులను అందజేత**



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, వారి సేవలోనే నిరంతరం శ్రమిస్తామని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ పట్టణంలోని 22వ వార్డు, మండల పరిధిలోని సిర్సపల్లి, రాజపల్లి, చెల్పూర్, బొత్తలపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే స్వయంగా పర్యటించి, లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ నిధి కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్తూ, క్లిష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన ప్రథమ కర్తవ్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ భాగస్వామినై ఉంటానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసమే తనకు కొండంత బలమని, వారి సేవ చేయడమే తన బాధ్యత, సంక్షేమమే తన ఏకైక లక్ష్యమని పేర్కొంటూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా తాము ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.డి. జాబెద్, పీఏసీఎస్ చైర్మన్ కొండాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, కేడీసీసీబీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, మాజీ ఎంపీపీ వెంకటేష్ లతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ల్యాద శ్యామ్‌రావు ఏకగ్రీవ ఎన్నిక.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**

మల్లంపల్లి మండల నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావును సోమవారం మండలంలోని 10 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే సమావేశంలో భూపాల్‌నగర్ సర్పంచ్ రమణారెడ్డిని ఉపాధ్యక్షుడిగా, గుత్తూరు తండా సర్పంచ్ రాజు నాయక్‌ను జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ల్యాద శ్యామ్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, హెల్త్ అండ్ మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబును సర్పంచులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, డాక్టర్ రవిబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చిట్టి రెడ్డి రామ్‌రెడ్డి, కుడిశెలకుంట సర్పంచ్ అనిత రామ్మోహన్ రెడ్డి, రామచంద్రపురం సర్పంచ్ స్వరూప ప్రతాప్ రెడ్డి, శ్రీనగర్ సర్పంచ్ ఆకుల మల్లేష్, ముద్దునూరు తండా సర్పంచ్ వనిత రాజేందర్, శివతండా సర్పంచ్ భాస్కర్, దేవ్‌నగర్ సర్పంచ్ సంతోష్, మహమ్మద్ గౌస్‌పల్లి సర్పంచ్ కార్తీక్, కక్కర్ల సాంబయ్య, షాపూర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

కట్టంగూర్, జూన్ 29, ప్రభాతవార్త,



తెలంగాణ తొలి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ 73వ జన్మదిన వేడుకలు నకిరేకల్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు కట్టంగూర్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్లు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా టీపీసీసీ డెలిగేట్, మాజీ జెడ్పీటీసీ సుంకర బోయిన నరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి ఛత్రపతిలు మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన నేతి విద్యాసాగర్ విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడారని కొనియాడారు. నిరుపేదల కష్టాలు తెలిసిన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రెండుసార్లు శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై, సభలో వెనుకబడిన వర్గాల సమస్యలపై గంభీరమైన గళాన్ని వినిపించారని వారు పేర్కొన్నారు. ఆ తర్వాత శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, సభా నిర్వహణలో అపర మేధావిగా అందరి ప్రశంసలు అందుకున్నారని శ్లాఘించారు. రాజకీయం అంటే అధికారం కాదు.. సామాన్యుడి ముఖంలో నవ్వు చూడటమే అని నమ్మే గొప్ప వ్యక్తిత్వం నేతి విద్యాసాగర్‌ది అని వారు కొనియాడారు. ఈ స్కూటర్, కార్ల ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరేణి వెంకటేశ్వర్లు గౌడ్, మాద లింగస్వామి, సర్పంచులు ముక్కాముల శ్యామల శేఖర్, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, చిలుముల సైదులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మేడి ఇద్దయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు గట్టిగొర్ల సత్తయ్య, బొడ్డుపల్లి సైదులు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఎరుకల లక్ష్మీనారాయణగౌడ్, నర్సింగ్ దుర్గయ్య, చెరుకు రామన్న, నర్సింగ్ నరసింహ, ఏనుగు సైదులు, ఏకుల సైదులు, ఊట్కూరు సాయి, నగేష్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

### రైతులకు 10 జతల ఎద్దులు, కోడెల పంపిణీ



**కట్టంగూర్, జూన్ 29, ప్రభాతవార్త,** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సేంద్రియ పద్ధతులను అవలంబించాలని శ్రీకృష్ణ గోశాల కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. భూమిని, గోవును సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. విషరహిత ఆహారం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రకృతి వ్యవసాయమే మార్గమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, శ్రీకృష్ణ గోశాల తరఫున రైతులకు చేయూతనిస్తూ 10 జతల ఎద్దులు, కోడెలను సోమవారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమం రైతుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించిందని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల భూమి సారవంతత తగ్గిపోతుండటం తో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. గోవు ఆధారిత వ్యవసాయ పద్ధతులు రైతులకు ఆర్థికంగా కూడా లాభదాయకం గా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు బసవోజు వినోద్, తండు సైదులు గౌడ్, అశోక్, వెంకన్న, విశ్వ పాల్గొన్నారు. అలాగే ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన శివప్రసాద్ గుడిపాటి, రెడ్డిపల్లి సాగర్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొని రైతులకు ప్రోత్సాహం అందించారు.

## ఓట్ల గల్లంతు కాకుండా చూడాలి

### -- ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రణవ్



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), కాంగ్రెస్ బూత్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి ఓట్లు గల్లంత కాకుండా చూడాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ బూత్‌లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలు అందించే ఫారాలు, సెట్‌లను ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా భర్తీ చేయాలని, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిస్తోందని స్పష్టం చేస్తూ, ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితా నుంచి గల్లంతు కాకుండా, ప్రతి ఓటరునూ నమోదు చేసే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కోఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, గ్రామ శాఖ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### -- చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది... ప్రణవ్ బాబు

చేనేత సహకార సంఘాల సమగ్ర అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. సోమవారం హుజురాబాద్ మండలం రాంపూర్ – రంగాపూర్ పరిధిలోని బాపూజీ చేనేత సహకార సంఘాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన సంఘం పాలకవర్గ సభ్యులను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపూజీ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ముషం వెంకట నారాయణ, ఉపాధ్యక్షుడు జడల వెంకటేశ్వర్లు, కోశాధికారి ముషం రవి, పాలకవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, ప్రభులింగం, సదానందం, శాంతయ్య, బండారి శోభా – సదానందం, పద్మతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, జిల్లా అధికార ప్రతినిధి నేరేళ్ల మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు సజ్జు, గ్రామ శాఖల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామచంద్రం, నరసింహ రెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గడపకే సంక్షేమం.. ప్రజల సేవే లక్ష్యం..!

### గ్రామగ్రామాన సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ..

**జమ్మికుంట హుజురాబాద్, ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, రాజపల్లి, చెల్పూర్, బొత్తలపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి (సి.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు అనారోగ్యం, ప్రమాదాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సీఎం ఆర్ ఎఫ్ ఆర్థిక సహాయం వారి గడప వద్దకే చేరేలా చేసి, ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రతి సందర్భంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు."ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ మీతోనే ఉంటానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజల విశ్వాసమే నాకు బలం.. వారి సేవ చేయడమే నా బాధ్యత, సంక్షేమమే నా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రజలకు



అవసరమైన ప్రతి సమయంలో అండగా నిలుస్తూ, ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రతి ఇంటి గడపకు చేర్చడంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిగా నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అభివృద్ధి-సంక్షేమమే ఎజెండాగా ముందుకు సాగుతునానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జవీద్), సహకార సంఘం చైర్మన్ కొండాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, జిల్లా కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, మాజీ ఎంపీపీ వెంకటేష్, గ్రామ సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి..

### శ్రమ దోపిడి గురి చేస్తున్న ప్రభుత్వం..

### కొప్పుల శంకర్.



**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:** 8 సంవత్సరాలుగా ఒకే వేతనంపై పని చేయిస్తూ శ్రమ దోపిడీకి ప్రభుత్వం గురిచేస్తుందని, వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి, రాచపల్లి గ్రామంలో కార్మికులను ఉద్దేశించి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కార్మికుల కనీస వేతనం, అలాగే ఉద్యోగ భద్రత, పీఎఫ్ ఇఎస్ఐ, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు, ప్రమాద బీమా సౌకర్యం 20లక్షలు అందించాలని, అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికీ రెండున్నర సంవత్సరాలుగా ఏ ఒక్క సమస్య కార్మికులకు పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం పల్లెలను శుభ్రం చేస్తూ ప్రజలకు నీటి సదుపాయం వీధిలైట్లు కాలువల నిర్వహణ చెత్త సేకరణ లాంటి సేవలందిస్తున్న పంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చులకన భావంతో చూస్తుందని, ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి ప్రతినెల క్రమం తప్పకుండా కార్మికుల బ్యాంక్ అకౌంట్లో వేతనాలు జమ చేయాలని, ఇప్పటికే గతంలో ఇచ్చిన జీవోలు కార్మికులకు డ్రెస్సులు, పనిముట్లు, సబ్బులు, బెల్లం బూట్లు, గ్లౌజులు, కొబ్బరి నూనె తదితరాలు అమలు చేయడంలో మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు వైఫల్యం చెందుతున్నారని, ఇప్పటికీ నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయి కుటుంబ భారం మోయలేని పరిస్థితులు దాపురించాయని, 8 సంవత్సరాల ఇప్పటికీ అనేక ధరలు రెండింతలు అయ్యాయని కార్మికుల వేతనం మాత్రం చాలీచాలని 9500 వేతనమే ప్రభుత్వం ఇస్తుందని దీనిపై దశలవారీయ కార్మికుల ఐక్యం చేసి పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు బండ సమ్మయ్య కార్మికులు, బొబ్బిలి రమేష్, కంచర్ల కుమార్, సదానందం లతో పాటు పలువురు పాల్గొన్నారు.